Cell : 98498 39560

RNI.No : APTEL/2021/80994




# వజ్ర భారతి

Dare to Write... Dare to fight

vajrabharathi@gmail.com

ఎడిటర్ :
పమ్మి ఏడుకొండలు

సామాజిక, రాజకీయ జాతీయ తెలుగు దినపత్రిక




సంపుటి : 4 సంచిక : 70 ఎడిటర్ : పి.ఏడుకొండలు వెల : 2 రూపాయిలు తేదీ: బుధవారం 12 -3-2025 పేజీలు : 12 E-mail:vajrabharathi@gmail.com

# రౌడీలు, ఫ్యాక్షనిస్టులు అనే మాటే వినబడకూడదు

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించం: సీఎం

- ఆడబిడ్డల జోలికొస్తే అదే చివరి రోజవుతుంది
- మహిళలకు రక్షణగా 'శక్తి' యాప్ ప్రారంభించాం
- గంజాయి, డ్రగ్స్‌పై 'ఈగల్' యుద్ధం ఆపేది లేదు
- నేరస్థులకు కూటమి ప్రభుత్వం సింహస్వప్నమే
- శాసనసభలో సీఎం చంద్రబాబు హెచ్చరికలు

అమరావతి, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో గత ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రజలు స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితులు తలెత్తాయని, ప్రభుత్వ ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని చెప్పారు. మంగళవారం శాసనసభలో శాంతిభద్రతల అంశంపై ఆయన మాట్లాడారు. ప్రజలు భయం లేకుండా సంతోషంగా జీవించాలంటే శాంతిభద్రతలను కాపాడటం చాలా ముఖ్యమని తెలిపారు. తమ ప్రభుత్వంలో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని, తప్పు చేసినవారి తీట

- మిగతా 2వ పేజీలో



# భారత్‌కు, గ్లోబల్ సౌత్‌కు మధ్య ఒక వంతెన



- భారతదేశ కుటుంబంలో ఒక అంతర్భాగం
- ప్రవాస భారతీయుల సమావేశంలోధ ప్రధానమంత్రి మోదీ స్పష్టీకరణ
- మోదీ రెండు రోజుల మారిషస్ పర్యటన ప్రారంభం
- మోదీకి ఘన స్వాగతం పలికిన మారిషస్ ప్రభుత్వం
- తరలివచ్చిన ప్రధానమంత్రి, మంత్రివర్గం

మిగతా 2లో



## అరవింద్ కేజ్రీవాల్‌కు ఎదురుదెబ్బ

**పాత కేసులో ఎఫ్ఐఆర్ నమోదుకు కోర్టు అనుమతి**

ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఎదురుదెబ్బ తగిలింది. కేజ్రీవాల్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ 2019లో దాఖలైన పిటిషన్‌పై విచారణకు రౌస్ అవెన్యూ కోర్టు అనుమతించింది. మార్చి 18వ తేదీలోగా కేజ్రీవాల్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఢిల్లీ పోలీసులను

2లో

## గ్రూప్-2 పరీక్షా ఫలితాలు విడుదల



# స్వయం ఉపాధికి రూ.6 వేల కోట్లు

- మార్చి 15న నోటిఫికేషన్...
- అదే రోజు నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ
- జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవంసందర్భంగా మంజూరు పత్రాలు
- రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మందికిప్రయోజనం..
- చాకలి ఐలమ్మ వర్సిటీకి తక్షణమే రూ.115 కోట్లు



హైదరాబాద్: రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన నిరుద్యోగులకు స్వయం ఉపాధి కోసం ప్రత్యేక పథకాన్ని అమల్లోకి తేనున్నట్టు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. రాజీవ్ యువ వికాసం పేరుతో అమలు చేయనున్న ఈ పథకం కోసం రూ.6వేల కోట్లు కేటాయిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన నిరుద్యోగులకు ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. మంగళవారం

మిగతా 2లో



## కాంగ్రెస్ ప్రభుత్వానిది దివాలాకోరుతనం

**రూ.1.5 లక్షల కోట్లు కావాలని కేంద్రానికి లేఖ రాయడం చిన్నపిల్లల నవ్వులాటలా ఉంది**

**నన్ను ఎవరు తిట్టినా వారి విజ్ఞతకే వదిలేశాను : కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి**

న్యూఢిల్లీ, మార్చి: తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాన చేస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ

2లో

# రైతాంగ సమస్యలే కేంద్రంగా నిలదీయాలి



- సీఎం రేవంత్, మంత్రి వర్గం పనితీరు గుడ్డెద్దు చేలో పడినట్టు ఉంది
- బీఆర్ఎస్ శాసనసభాపక్ష భేటీలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యాఖ్య
- పార్టీ సీనియర్ సభ్యులు 'షాడో కేబినెట్'లా వ్యవహరించాలి
- గత ఏడాది కాలంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుదేలైంది
- ప్రభుత్వ అప్పులు, బడ్జెట్ లెక్కలపై అధ్యయనం చేయాలి
- ప్రతి అంశంపై ఆధారాలతో ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలి
- బీఆర్ఎస్‌పై నిందలను బలంగా తిప్పికొట్టాలని దిశానిర్దేశం

హైదరాబాద్: "ముఖ్యమంత్రికి అనుభవం, జ్ఞానం లేకున్నా కనీసం కామన్ సెన్స్‌ను కూడా ఉపయోగించడం లేదు. సీఎంకు అనుభవం లేని సందర్భంలో మంత్రివర్గంలో ఒకరిద్దరు అనుభవజ్ఞులు దిశానిర్దేశం చేసి ప్రభుత్వాన్ని నడుపుతారు. కానీ రాష్ట్రంలో సీఎం, మంత్రివర్గం పనితీరు గుడ్డెద్దు చేలో పడినట్లుగా ఉంది. హామీలు, పథకాల అమలును పక్కనపెడితే ప్రజల కనీస అవసరాలైన సాగు, తాగునీరు, విద్యుత్ సరఫరా వంటివి కూడా అందించలేకపోతున్నారు. రేవంత్ ప్రభుత్వం కేవలం ఏడాదిలోనే తీవ్ర ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుంది. ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని వాటిని అసెంబ్లీలో ఎత్తిచూపడమే మన మీద ఉన్న అతి పెద్ద బాధ్యత"



## 15న తణుకులో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'

విశాఖపట్నం, ఈ ఏడాది అక్టోబరు రెండో తేదీ నాటికి డంపింగ్ యార్డు రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడమే లక్ష్యమని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. మంగళవారం జీవీఎంసీ అధికారులు, కార్పొరేటర్లతో పట్టాభిరామ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో చెత్త, పారిశుధ్య నిర్వహణ, నీటి సరఫరా, యూసీడీ విభాగాల ద్వారా అందుతున్న సేవలు, కార్యక్రమాలను అధికారులు ఆయనకు వివరించారు. అనంతరం పట్టాభి మీడియాతో మాట్లాడుతూ..

# రైతాంగ సమస్యలే కేంద్రంగా నిలదీయాలి

(మొదటి పేజీ తరువాయి)

అని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పార్టీ అధ్యక్షుడు కె. చంద్రశేఖర్‌రావు దిశానిర్దేశం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న అవాస్తవాలు, వేస్తున్న నిందలను తిప్పికొట్టాలని సూచించారు. బుధవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో మంగళవారం తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ శాసనసభాపక్షం సమావేశమైంది. 3 గంటల పాటు జరిగిన ఈ భేటీలో బీఆర్ఎస్ తరపున అసెంబ్లీలో లేవనెత్తాల్సిన అంశాలు, అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. "రాష్ట్ర అప్పుల లెక్కలపై రేవంత్, మంత్రులు అబద్ధాలు చెప్తున్నారు. గత ఏడాదికాలంలో రాష్ట్ర ఆర్థిక రంగం కుదేలైంది. బడ్జెట్‌తోపాటు సవరించిన అంచనాలను కూడా ప్రభుత్వం సభ ముందు పెడుతుంది. ఆదాయ లోటు కూడా భారీగా ఉండబోతోంది. అందువల్ల బడ్జెట్ ప్రతిపాదనలను లోతుగా అధ్యయనం చేయండి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో వివిధ శాఖల మంత్రులుగా పనిచేసినవారు మన పార్టీ తరపున ఉభయ సభల్లోనూ ఉన్నారు. వారు 'షాడో కేబినెట్'లా వ్యవహరించి పద్దులపై చర్చ సందర్భంగా బడ్జెట్ ప్రతిపాదనల్లోని డొల్లతనాన్ని ఎండగట్టాలి.." అని కేసీఆర్ స్పష్టం చేశారు. తాగు, సాగునీటి కష్టాలతోపాటు రుణమాఫీ, రైతు భరోసా, విద్యుత్ కోతలు, వ్యవసాయ బోరు మోటార్లు కాలిపోతుండటం, ఎండుతున్న పంటలు వంటి రైతాంగ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలతో వివిధ రంగాల్లో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం, బడ్జెట్ ప్రతిపాదనలు, పద్దులు, ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా ఎత్తిచూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై నెలకొన్న ప్రజావ్యతిరేకతకు సోషల్ మీడియా అద్దం పడుతోందని, నిజానికి అంతకంటే ఎక్కువ వ్యతిరేకత క్షేత్రస్థాయిలో నెలకొందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ శాసనసభాపక్ష భేటీకి నలుగురు సభ్యులు ముందస్తు సమాచారం ఇచ్చి గైర్హాజరు అయ్యారు. వ్యక్తిగత పనులతో తాము సమావేశానికి రాలేకపోతున్నట్టు తెలిపారు. గైర్హాజరైన వారిలో ఎమ్మెల్యేలు మర్రి రాజశేఖర్‌రెడ్డి, అనిల్‌జాదవ్, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, తక్కెళ్లపల్లి రవీందర్‌రావు ఉన్నారు. దాదాపు 25 అంశాలపై దిశానిర్దేశం

సుమారు మూడు గంటల పాటు సాగిన బీఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో కేసీఆర్ దాదాపు 25 అంశాలకు సంబంధించి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. బీసీ, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లులు, గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ ప్రయోజనాలు, డీఏలు, పీఆర్సీ తదితరాలపై గొంతు వినిపించాలని సూచించారు. మహిళలు, ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు, వైద్యరంగంలో దిగజారిన ప్రమాణాలు, దళిత బంధు నిలిపివేత, గొర్రెలు, చేపపిల్లల పంపిణీ, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం వంటి అంశాలు ప్రస్తావించాలన్నారు. ఏపీ నదీ జలాల చౌర్యం, పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టుపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం, ప్రభుత్వ బిల్లుల చెల్లింపులో 20శాతం కమిషన్ల ఆరోపణలు, పరిశ్రమల ఏర్పాటుకు బలవంతపు భూసేకరణ వంటి అంశాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు. కేంద్రం నుంచి నిధుల సాధన, కులగణనలో తప్పులు, బెల్ట్‌షాపుల తొలగింపు, ఎల్ఆర్ఎస్, మేడిగడ్డ పునరుద్ధరణ వంటి అంశాల్లో ప్రభుత్వ వైఖరిని నిలదీయాలని దిశానిర్దేశం చేశారు.

బుధవారం నుంచి ప్రారంభమవుతున్న అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ హాజరుకానున్నారు. ఆయన మంగళవారం ఉదయం ఎర్రవల్లి నివాసం నుంచి వచ్చి తెలంగాణ భవన్‌లో జరిగిన పార్టీ శాసనసభాపక్ష భేటీలో పాల్గొన్నారు.

# రౌడీలు, ఫ్యాక్షనిస్టులు అనే మాటే వినబడకూడదు

(మొదటి పేజీ తరువాయి)

తీస్తామని సీఎం హెచ్చరించారు. ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరిరోజు అవుతుందని స్పష్టం చేశారు. 'వైసీపీ ప్రభుత్వంలో నేను, మీరు, అందరమూ బాధితులమే. డ్రగ్స్, గంజాయి వినియోగం విపరీతంగా పెరిగింది. బాధ్యత గల ప్రతిపక్షంగా ఆందోళన చేస్తే.. తిరిగి టీడీపీ కార్యాలయంపై దాడి చేశారు. ఇంత దుర్మార్గాన్ని నా రాజకీయ జీవితంలో చూడలేదు. శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలపైనా ఉంది. రాజకీయాల ముసుగులో నేరాలు, ఘోరాలకు పాల్పడతామంటే ఈ ప్రభుత్వంలో సాగదు. శాంతిభద్రతలను పరిరక్షించే పోలీసులకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఉదాశీనంగా వ్యవహరిస్తే పోలీసుల పట్ల కూడా కఠినంగా వ్యవహరిస్తాం' అన్నారు. సీఎం ఇంకా ఏమన్నారంటే..

**ప్రజలు కూడా సహకరించాలి**

రాష్ట్రంలో గంజాయి సాగు చేసి ప్రజల జీవితాలతో చెలగాటమాడితే ఊరుకునేది లేదు. డ్రోన్ పెట్రోలింగ్‌తో గంజాయి సాగును గుర్తిస్తాం. ఒక్క ఎకరాలో కూడా గంజాయి పండించడానికి వీల్లేదు. వ్యాపారుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారి గంజాయి పండించే అమాయకులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తాం. తల్లిదండ్రులు కూడా గంజాయికి అలవాటుడిన తమ పిల్లల్ని జాగ్రత్తగా కంట్రోల్ చేయాలి. గత ప్రభుత్వం రాష్ట్రంలో గంజాయిపై కనీసం ఒక్కసారైనా సమీక్ష చేసిన పాపాన పోలేదు. అసెంబ్లీలో కూడా చర్చించలేదు. చివరికి పోలీసు వాహనాలకు పెట్రోలు కూడా ఇవ్వని పరిస్థితి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితులను చక్కదిద్దుతున్నాం. రాష్ట్రంలో గంజాయి సాగు, డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు 'ఈగల్' ద్వారా ఇప్పటికే యుద్ధాన్ని ప్రారంభించాం. దీనిని ఆపేది లేదు.

**ఆడబిడ్డల జోలికొస్తే అదే గతి**

సోషల్ మీడియాలో విచ్చలవిడితనం పెరిగిపోయింది. వ్యక్తిగత దూషణలతో ఆడబిడ్డలు తలెత్తుకుని తిరగలేని విధంగా వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. ప్రేమ పేరుతో అమ్మాయిలను ఇబ్బందులు పెడుతున్నారు. ఆడబిడ్డల జోలికొస్తే వారికి అదే చివరి రోజవుతుంది. గతంలో ఇలాగే దాచేపల్లిలో ఒక అమ్మాయిపై అఘాయిత్యానికి పాల్పడిన నేరస్థుడిని పట్టుకోవడానికి 10 టాస్క్‌ఫోర్స్ బృందాలు ఏర్పాటు చేశాం. ఇక తప్పించుకోలేనని భావించి నాలుగో రోజు అతనే ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. ఆడబిడ్డల జోలికొస్తే ఎవరికైనా ఇదే గతి పడుతుంది. ఆడబిడ్డలకు రక్షణగా నిన్ననే శక్తి యాప్‌ను ప్రారంభించాం. ఆడపిల్లలందరూ ఆ యాప్‌ను తమ సెల్‌ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆపద సమయంలో ఆ యాప్ ద్వారా సమాచారం అందిస్తే 6 నుంచి 9 నిమిషాల్లోనే పోలీసులు వస్తారు. ఇలాంటి ఫిర్యాదులు నమోదైన తర్వాత బాధితులకు ఏదైనా జరిగితే.. దానికి పోలీసులు బాధ్యత వహించాల్సి ఉంటుంది. దీనిపై అందరికీ అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలపై కూడా ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నేరస్థులకు 2, 3 నెలల్లోనే శిక్ష పడే పరిస్థితిని తీసుకువచ్చాం. సైబర్ నేరాలను అరికట్టేందుకు 26 సైబర్ పోలీసుస్టేషన్లు ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రంలో గత ప్రభు త్వం సృష్టించిన భూ సమస్యలు భయంకరంగా ఉన్నాయి. భూ ఆక్రమణలు, కబ్జాలకు పాల్పడేవారు భయపడేలా త్వరలోనే ల్యాండ్ గ్రాబింగ్-2024 చట్టాన్ని తీసుకురానున్నాం.

**హత్యా రాజకీయాలకు పాల్పడలేదు**

వైఎస్ వివేకా హత్య కేసులో ఆరుగురు సాక్షులు చనిపోవడం ఆలోచించాల్సిన అంశం. 2019లో నేను సీఎంగా ఉండగానే వివేకా హత్య జరిగింది. ఆయన గుండెపోటుతో చనిపోయారని ఆ రోజు ఉదయమే వాట్సాప్ మెసేజ్ వచ్చింది. నేను కూడా నిజమని నమ్మేశాను. నేరస్థులు ఏవిధంగా ట్రాప్‌లో పడేస్తారనడానికి ఇదొక ఉదాహరణ. నేను హత్యా రాజకీయాల మరక అంటకుండా 40ఏళ్లు రాజకీయాలు చేశాను. హత్యా రాజకీయాలు చేసినవారికి వ్యతిరేకంగా పోరాడి ప్రజాక్షేత్రంలో శిక్ష పడేలా చేసి.. వారిని రాజకీయాల్లో లేకుండా చేశానే తప్ప నేనెప్పుడూ హత్యా రాజకీయాలు చేయలేదు' అని చంద్రబాబు వివరించారు.

## స్వయం ఉపాధికి

# రూ.6 వేల కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగులను పట్టించుకోలేదని, ఆయా వర్గాల కోసం పెట్టిన ఆర్థిక కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో నిరుద్యోగ యువత కోసం కొత్త పథకాన్ని తెస్తున్నామని చెప్పారు. ఈ పథకం కింద ఆయా వర్గాలకు చెందిన యువకులకు వ్యక్తిగతంగా రూ.3 లక్షల వరకు ఆర్థిక సాయం చేస్తామని చెప్పారు. ఇందుకోసం ఈ నెల 15న నోటిఫికేషన్ జారీ చేస్తామని, ఆ రోజు నుంచే ఆన్‌లైన్‌లో రాజీవ్ యువ వికాసం పథకం కోసం నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. వచ్చే నెల 5 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని, ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు ఈ దరఖాస్తులను పరిశీలించి, జిల్లాల కలెక్టర్లు అర్హులను ఎంపిక చేస్తారని వివరించారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తామని చెప్పారు. ప్రస్తుతానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల నిరుద్యోగులకు ఆయా కార్పొరేషన్ల ద్వారా ఈ పథకాన్ని అమలు చేస్తామని, ఇతర వర్గాలకు కూడా భవిష్యత్తులో అమలు చేసే ఆలోచన ఉందని భట్టి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వమే నిరుద్యోగులకు బ్యాంకు లింకేజీతో రుణం ఇప్పిస్తుందన్నారు. రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సమానంగా ప్రయోజనం చేకూరుస్తామన్నారు.

**ఐలమ్మ వర్సిటీకి రూ.540 కోట్లు**

వీర వనిత చాకలి ఐలమ్మ పేరిట ఏర్పాటు చేసిన మహిళా విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం రూ.540 కోట్లు కేటాయించామని, దేశంలోనే ఉత్తమ వర్సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి చెప్పారు. ఈ వర్సిటీ ప్రాంగణంలో ఉన్న చారిత్రక కట్టడాలను పునరుద్ధరించేందుకు మాస్టర్‌ప్లాన్ రూపొందించినట్టు చెప్పారు. వర్సిటీ ప్రధాన ద్వారం మూసీ నదిని ఆనుకుని ఉందని, మూసీ పునరుజ్జీవం తర్వాత ఈ ప్రధాన గేటును తిరిగి ప్రారంభిస్తామన్నారు.

వారసత్వ కట్టడాల పునరుద్ధరణ పనుల ప్రారంభానికి తక్షణమే రూ.15.5 కోట్లు, నూతన భవనాల నిర్మాణానికి రూ.100 కోట్లు విడుదల చేస్తున్నట్టు భట్టి వెల్లడించారు. అనంతరం వర్సిటీ ప్రాంగణంలోని చారిత్రక కట్టడాలను వర్సిటీ వీసీ సూర్య ధనుంజయతో కలిసి భట్టి పరిశీలించారు. భట్టి వెంట ఎంపీ పోరిక బలరాం నాయక్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఐ

# భారత్‌కు, గ్లోబల్ సౌత్‌కు మధ్య ఒక వంతెన

పోర్ట్ లూయిస్: భారత్‌కు, గ్లోబల్ సౌత్‌కు మధ్య మారిషస్ ఒక వంతెన అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మారిషస్ కేవలం భాగస్వామ్య దేశం మాత్రమే కాదని, భారతదేశ కుటుంబంలో ఒక అంతర్భాగమని చెప్పారు. మారిషస్ అంటే 'మినీ ఇండియా' అని అభివర్ణించారు. ఆయన మంగళవారం మారిషస్ రాజధాని పోర్ట్ లూయిస్‌లో ప్రవాస భారతీయులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో మారిషస్ ప్రధాని డాక్టర్ నవీన్‌చంద్ర రామ్‌గూలమ్, వీణా దంపతులు, మంత్రివర్గ సభ్యులు సైతం పాల్గొన్నారు. భారత్, మారిషస్ మధ్య బలమైన చారిత్రక సంబంధాలు ఉన్నాయని మోదీ గుర్తుచేశారు.ఓవర్సీస్ సిటిజెన్ ఆఫ్ ఇండియా(ఓసీఐ) కార్డులను రామ్‌గూలమ్ దంపతులకు మోదీ అందజేశారు. మారిషస్‌లోని ఏడో తరం భారతీయులకు కూడా ఈ కార్డులు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. అంతకుముందు రెండు రోజుల పర్యటన నిమిత్తం మారిషస్‌కు చేరుకున్న ప్రధాని మోదీకి చిరస్మరణీయమైన స్వాగతం లభించింది.

రాజధాని పోర్ట్ లూయిస్‌లోని సర్ సీవూసాగర్ రామ్‌గూలమ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో మారిషస్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గూలమ్‌తోపాటు ఉప ప్రధానమంత్రి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, నేషనల్ అసెంబ్లీ స్పీకర్, ప్రతిపక్ష నేత, విదేశాంగ మంత్రి, కేబినెట్ సెక్రెటరీ తదితరులు ఘన స్వాగతం పలికారు. మోదీని స్వాగతించడానికి మొత్తం మంత్రివర్గం తరలిరావడం గమనార్హం. మంత్రులు, అధికారులు సహా 200 మందికి ఆయన కోసం ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు.

**బిహారీ సంప్రదాయ స్వాగతం**

మారిషస్‌లో నివసిస్తున్న భారతీయులు ప్రధాని మోదీకి సాదర స్వాగతం పలికారు. మోదీ బస చేసిన హోటల్ వద్ద భారతీయ మహిళలు సంప్రదాయ బిహారీ సాంస్కృతిక సంగీతభరిత నృత్యం 'గీత్ గవాయ్'తో ఆయనను స్వాగతించారు. అలాగే భోజ్‌పురి సంప్రదాయ గీతం ఆలపించారు. భారత త్రివర్ణ పతాకం చేతబూని 'భారత్ మాతాకీ జై' అని బిగ్గరగా నినదించారు. తనకు లభించిన అపూర్వమైన గౌరవ మర్యాదల పట్ల ప్రధాని మోదీ సంతోషం వ్యక్తం చేశారు.

**మారిషస్ అధ్యక్షుడికి గంగాజలం బహూకరణ**

మారిషస్ అధ్యక్షుడు ధరమ్ గోకుల్‌కు ప్రధాని మోదీ అరుదైన కానుక అందజేశారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ప్రయాగ్‌రాజ్‌లో త్రివేణి సంగమం వద్ద జరిగిన మహా కుంభమేళా సమయంలో ఇత్తడి, రాగి పాత్రలో సేకరించిన పవిత్ర గంగజలాన్ని బహూకరించారు. బిహార్‌లో సాగు చేసిన సూపర్‌ఫుడ్ మఖానాతోపాటు మరికొన్ని బహుమతులు సైతం అందించారు. అలాగే ధరమ్ గోకుల్ భార్య బృందా గోకుల్‌కు బనారసీ చీరను కానుకగా ఇచ్చారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానిది దివాలాకోరుతనం

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి వనరులకు తగ్గట్టుగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఇన్ని నెలల తర్వాత రూ.1.5 లక్షల కోట్లు కావాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం హాస్యాస్పదమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.3 లక్షల కోట్ల అప్పు మాత్రమే ఉందనుకున్నామని, ఇప్పుడు రూ.7.5 లక్షల కోట్లు ఉందని తెలిసిందని, అప్పులకు వడ్డీలు చెల్లించలేకపోతున్నామని చెప్పడం.. రాహుల్, రేవంత్, కాంగ్రెస్ అసమర్థతకు అద్దం పడుతోందని ధ్వజమెత్తారు. వైఫల్యాలను ప్రశ్నిస్తున్న ప్రజల దృష్టిని మళ్లించడం కోసం ఇప్పుడు కేంద్రాన్ని డబ్బులు అడగటం దివాళాకోరుతనమని మండిపడ్డారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా దేశ, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కేంద్ర ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని తెలిపారు. తెలంగాణలో రీజినల్ రింగ్ రోడ్డును తప్పకుండా పూర్తి చేస్తామన్నారు. రైల్వే ప్రాజెక్టులకు ఇచ్చిన హామీ కంటే ఎక్కువ నిధులే కేటాయిస్తామని తెలిపారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ పనులు 65 శాతం పూర్తయ్యాయని చెప్పారు. రూ.750 కోట్ల వరకు బడ్జెట్ పెరిగే అవకాశం ఉన్నా, వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ఉత్పత్తి ప్రారంభిస్తామని వెల్లడించారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి భూమి పూజ చేసిన విషయం కూడా కాంగ్రెస్ ఎంపీలకు తెలియకుండా, దాని గురించి రైల్వే మంత్రికి మెమొరాండం ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు.

**'వూట్జ్.. ది ఫర్‌గాటెన్ మెటల్ క్రాఫ్ట్ ఆఫ్ డెక్కన్' పుస్తకావిష్కరణ..**

'వూట్జ్.. ది ఫర్‌గాటెన్ మెటల్ క్రాఫ్ట్ ఆఫ్ డెక్కన్' పుస్తకాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రెండు వేల ఏళ్ల కిందటే స్టీలు వంటి అద్భుతమైన లోహాల తయారీలో మన పూర్వీకులు ఎంతో ప్రావీణ్యం సంపాదించారని తెలిపారు. స్టీలు కన్నా శక్తిమంతమైన లోహమైన 'వూట్జ్' గురించి ప్రపంచానికి తెలియజేసేందుకు రచయిత జై కిషన్ శ్రీ పెరంబుదూరు చేసిన కృషిని ప్రశంసించారు. నిజామాబాద్, కరీంనగర్, వరంగల్‌లో ఈ లోహం ఒకప్పుడు అందుబాటులో ఉండేదని తన పరిశోధనలో వెల్లడైందని పుస్తకంలో పేర్కొన్నారని స్పష్టం చేశారు. ఈ లోహాన్ని వెలికితీసేందుకు జీఎస్ఐని ఆదేశిస్తామని కిషన్‌రెడ్డి తెలిపారు.

# అరవింద్ కేజ్రీవాల్‌కు ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

అదేశించింది. కేజీవ్రాల్, ఆప్ మాజీ ఎమ్మెల్యే గులాబ్ సింగ్, మాజీ ద్వారక కౌన్సిలర్ నితిక శర్మ ఉద్దేశపూర్వకంగానే ప్రజా నిధులను దుర్వినియోగం చేస్తూ ఢిల్లీలోని వివిధ ప్రాంతాల్లో భారీ హోర్డింగ్‌లు పెట్టారని పిటిషనర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. వీరందరిపైనా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోర్టును కోరారు. దీనిపై అడిషనల్ చీఫ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ నేహా మిట్టల్ మంగళవారం నాడు ఢిల్లీ పోలీసులకు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ ఆదేశాలిచ్చారు. దీనికి ముందు 2022లో ఈ ఫిర్యాదును మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్రు తోసిపుచ్చారు. అయితే సెషన్ కోర్టు ఆ నిర్ణయాన్ని కొట్టివేస్తూ పిటిషన్‌ను పునఃపరిశీలించాలని మెజిస్ట్రేట్‌ను ఆదేశించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 'ఆప్' పదేళ్ల పాలనకు బీజేపీ గండికొడుతూ ఘనవిజయం సాధించింది. ఈ క్రమంలో హోర్డింగ్‌ల పేరుతో ప్రజానిధుల దుర్వినియోగంపై కేజీవ్రాల్‌పై ఎఫ్ఐఆర్ నమోదుకు కోర్టు ఆదేశాలివ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# గ్రూప్-2 పరీక్షా ఫలితాలు విడుదల

హైదరాబాద్,:ప్రభుత్వ శాఖల్లోని ఖాళీల భర్తీకి నిర్వహించిన గ్రూప్-2 పరీక్ష ఫలితాలు మంగళవారం సాయంత్రం విడుదలయ్యాయి. జనరల్ ర్యాంకింగ్ లిస్టును టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. 783 పోస్టుల భర్తీకి 2022లో గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదలకాగా, 5 లక్షలకుపైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ పరీక్షలకు 46 శాతం మంది అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారు. అంటే సగానికి సగం మంది మాత్రమే గ్రూప్-2 పరీక్షలను రాశారు. 2024 డిసెంబర్ 15, 16న పరీక్షలు నిర్వహించారు.

# హామీల అమలులో జాప్యం ఆర్థిక పరిస్థితి బాగాలేకనే



వైరా/నేలకొండపల్లి, ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉందని, అందువల్లే హామీల అమలులో జాప్యం జరుగుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా వైరా మండలం పుణ్యపురంలో పైలట్ ప్రాజెక్టుగా రూ.5.45 కోట్లతో నిర్మించనున్న 109 ఇందిరమ్మ గృహాలకు ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. నేలకొండపల్లి మండలం నాచేపల్లి గ్రామంలోనూ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులందరికీ రైతుభరోసా సాయాన్ని ఈ నెలాఖరులోగా పూర్తిగా చెల్లిస్తామన్నారు. కొందరికి ఇంకా రుణమాఫీ అందని మాట వాస్తవమేనని, ఆ సమస్యలను కూడా పరిష్కరిస్తామన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని రూ.7.19 లక్షల కోట్ల మేర అప్పులపాలు చేశారని ఆరోపించారు. ఆర్థిక సంక్షోభాన్ని అధిగమిస్తూనే తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. కేవలం మూడు నెలల్లోనే రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామన్నారు. 2004%-% 2014 కాలంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి ఏపీలో 23 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించిందని చెప్పారు. ఆ తరువాత కేసీఆర్ పదేళ్లలో 1.5 లక్షల డబుల్ బెడ్‌రూం ఇళ్లు మాత్రమే మొదలుపెట్టారని, వాటిని కూడా పూర్తిచేయకుండా వదిలేశారని ఆరోపించారు. ప్రస్తుత తమ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే 4.16 లక్షల పైచిలుకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తోందన్నారు. కళ్లుండి చూడలేని కబోదిలా కేసీఆర్, కేటీఆర్ అహంకారపూరితంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ గాండ్రింపులకు భయపడేవారు ఎవరూ లేరన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులు తమ సమీపంలోని ఏర్లు, వాగుల నుంచి ఇసుక తోలుకుంటే ఎలాంటి ఇబ్బందులు పెట్టొద్దని పోలీసుశాఖను మంత్రి పొంగులేటి ఆదేశించారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈనెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి తణుకు రాక

## సభా ప్రాంగణం, హెలిప్యాడ్ ప్రాంతాల పరిశీలన ..





**తణుకు, వజ్రభారతి,మార్చి 11, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తణుకు పట్టణంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు మార్చి 15వ తేదీన తణుకు రానున్నారు. ఈ మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమాన్ని సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ నిషేధం అనే స్లొగన్ తో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి సంయుక్తంగా శ్రీ ముళ్ళపూడి వెంకటరాయ మెమోరియల్ పాలిటెక్నికల్ కాలేజ్ లో హెలిపాడ్, ఆడిటోరియం, జాస్తి సీతామహాలక్ష్మి బాలికోన్నత పాఠశాలలో పార్కింగ్ ప్రదేశం, జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ నందు ప్రజా వేదిక, స్టాల్స్ ప్రదర్శనకు ప్రాథమికంగా స్థలాల పరిశీలన చేయడం జరిగింది. బుధవారం ఆయా ప్రాంతాలను ముఖ్యమంత్రి కార్యాలయం సెక్యూరిటీ వింగ్ పరిశీలన చేసిన అనంతరం ఖరారు చేయడం జరుగుతుంది. పాలిటెక్నిక్ కళాశాలలోని ఆడిటోరియం నందు సుమారు 300 మంది పార్టీ ప్రతినిధులతో నిర్వహించనున్న ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. జడ్పీ స్కూల్ నందు సభా ప్రాంగణంలో సుమారు మూడు వేల మందితో ఏర్పాటు చేయనున్న పబ్లిక్ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సమావేశమై ప్రసంగించనున్నారు. అదే ప్రాంగణంలో ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువుల ప్రదర్శన స్టాల్స్ ను సందర్శించనున్నారు. స్థల పరిశీలన అనంతరం తణుకు మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధ శాఖల అధికారులతో సమావేశమై ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. తణుకు పట్టణంలో పారిశుద్ధ్యం నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. బారికేడింగ్ కు ఏర్పాటుకు అవసరమైన ప్రాంతాలను గుర్తించి త్వరితగతిన పూర్తి చేయాలని, హెలిప్యాడ్ ను సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. విద్యుత్తుకు ఎటువంటి అంతరాయం కలగకుండా అవసరమైన విద్యుత్ లైన్స్ ఏర్పాటు చేయడంతో పాటు, జనరేటర్లను కూడా సిద్ధంగా ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. భోజన ఏర్పాట్లను డీఎస్ఓ, డి.ఎం లు పర్యవేక్షించాలన్నారు. ఎండ తీవ్రత హెచ్చుగా ఉంటున్నందున సభా ప్రాంగణంలో త్రాగునీరు, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, తాడేపల్లిగూడెం, నరసాపురం ఆర్డీవోలు కతీబ్ కౌసర్ భానో, దాసిరాజు, డి.ఎస్.పి డి.విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ టి.రాంకుమార్, తహసిల్దార్ డివివిఎస్ అశోక్ వర్మ, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.తులసీరాధ, హెడ్మాస్టర్లు కే.పద్మావతి, పి.వరలక్ష్మి, స్థానిక నాయకులు టి.మారుతీ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి భారత్ స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక కు సాకా రాజు విజ్ఞప్తి



**పెనుమంట్ర, వజ్రభారతి, మార్చి 11, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** ఇంటర్నేషనల్ మనం ఫౌండేషన్ అధినేత డాక్టర్ కే చక్రవర్తి మండలంలోని నెగ్గిపూడి గ్రామంలో మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్ సంస్థను డాక్టర్ కర్రి మురళి శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ సాక రాజు , డాక్టర్ నక్కా నరేష్ కుమార్ లు సందర్శించారు . సేవలను అభినందిస్తూ... ప్రతి రాష్ట్రంలోనూ స్వచ్ఛంద సంస్థలకు కార్పోరేషన్ ఏర్పాటు చెయ్యాలని వివరించారు.ప్రతి రాష్ట్రంలోనూ నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ సంస్థల కొరకు ఒక ప్రత్యేకమైనటువంటి కార్పోరేషన్ ఏర్పాటు చేసి కార్పొరేషన్ ద్వారా కొన్ని నిధులను కేటాయించి రాష్ట్ర ప్రభుత్వాలచే రిజిస్ట్రేషన్ కాబడిన స్వచ్ఛంద సంస్థల సమాజ సేవకులకు అనారోగరీత్యా మరియు యాక్సిడెంట్ పరంగా, సాధారణ మరణము మరణ రీత్యా ,చనిపోయినటువంటి ప్రతి ఎన్జీవో సభ్యునికి చేదోడువాదోడుగా ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందించే విధంగా చెయ్యాలి, మరియు సమాజ సేవ చేస్తూ వృద్ధాప్యరిత్య పేదరికంతో జీవిస్తున్న ప్రతి సమాజసేవకునికి వారి జీవనానికి సరిపాడు ప్రత్యేక పెన్షన్ కల్పించాలి ,వారి జీవనాభివృద్ధి కోసం కార్పొరేషన్ ఉన్నటువంటి నిధుల ద్వారా వారికి ఆర్థిక సాయం అందజేయాలి అలాగే రుణ సదుపాయాలు కూడా కల్పించాలి మరియు వారి పిల్లల చదువులకు రాయితీ కల్పించాలని కోరారు.గత దశాబ్దాలకొద్దీ గవర్నమెంట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయబడి ఉండి సమాజంలో సమాజ శ్రేయస్సుకోసం నిరంతరము కృషి చేస్తున్నటువంటి సమాజ సేవకులకు తప్పనిసరిగా పైన పేర్కొన్న విధంగా మా యొక్క డిమాండ్లను గమనించి గుర్తించి యుద్ధ ప్రాతిపదికన తక్షణమే ఒక న్యాయపరమైనటువంటి కమిటీని ఏర్పాటు చేసి మరి సమాజ సేవకులకు చేయుత ఇస్తారని వారి సేవలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిగణంలో తీసుకొని వారికి తగినటువంటి న్యాయం చేకూరుస్తారని రాబోయే పార్లమెంట్ అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తి చట్టపరంగా రూపకల్పన చేస్తారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేస్తున్నాం భారత్ స్వచ్ఛంద సంస్థ ఐక్యవేదికను కోరారు .భారత్ స్వచ్ఛంద సంస్థ ఐక్యవేదిక ఆశయాలు గురించి వివరించారు. దేశంలో ఉన్న స్వచ్ఛంద సంస్థలన్నింటిని ఏకతాటిపైకి తీసుకురావడం, దేశంలో ఉన్న అన్ని స్వచ్ఛంద సేవా సంస్థలకు తప్పనిసరిగా ప్రభుత్వం గుర్తింపు వచ్చేవిధంగా కృషి చేయడం ,. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ( 1 ) ( ఏ ) ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో 15 శాతం నిధులు ఎన్జీఓ లకు కేటాయించే విధంగా కృషి చెయ్యడం , సేవాకార్యక్రమాల సమయం అప్పుడు ఎన్జీవో లకు ఉచిత బస్ పాస్, రైలు సౌకర్యం కల్పించే విధంగా, గౌరవవేతనం ఇచ్చేవిధంగా ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న అన్నిరకాల సంక్షేమ పథకాలు ఎన్జీవో లకు అందేవిధంగా ప్రయత్నం చేయాలని కోరారు.

# ఏజెంట్ల మోసాలకు చెక్....

## జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



అమలాపురం వజ్ర భారతి,మార్చి11: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించక విదేశాలకు వలస వెళ్లి తమ కుటుంబాలను పోషించుకోదలచిన వారికి అన్ని విధాల సౌకర్యవంతమైన చట్టబద్ధంగా,మార్గ నిర్దేశం చేసేందుకు స్థానిక కలెక్టరేట్లో విదేశీ వ్యవహారాల హెల్ప్ డెస్క్ (కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్) ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లో విధేసి వ్యవహారాల హెల్ప్ డెస్క్ కలెక్టర్,జిల్లా ఎస్పీ బి కృష్ణారావు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి, డిఆర్ఓ బిఎల్ఎన్ రాజకుమారి, ఆర్డీవోలు కె మాధవి,పి శ్రీకర్,డి అఖిల లు ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా నుండి విదేశాలకు వలస వెళ్లి జీవనోపాదులు పొందాలనుకునేవారికి అన్ని విధాల చట్టబద్ధంగా విదేశాలలో ఉన్న అవకాశాలు పాస్ పోర్టు వీసాలు పొందేందుకు గల మార్గాలను సూచించడంతోపాటు అన్ని విధాల గైడెన్స్ ఇస్తూ ఎటువంటి మోసాలకు గురికాకుండా సురక్షితంగా ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ఈ కేంద్రం ఒక వరంగా నిలుస్తుందన్నారు.విదేశాలకు వెల్లదలచిన వారు విదేశాలకు వెళ్లి తిరిగి వచ్చిన వారు మరల తిరిగి వెళ్ళేందుకు ఈ కేంద్రం తగిన చట్టబద్ధత కలిగిన సహకారాన్ని సలహాలను అందిస్తుందన్నారు. గతంలో ఏజెంట్లు, ఏజెంట్ సంస్థలు తరపున విదేశాలకు వెళ్లి ముందుగా సూచించిన ఉద్యోగం కాకుండా వెట్టి చాకిరీ పనులకు నియమించడం జరిగేదని అదే విధంగా సందర్శన వేషాలతో ఏజెంట్లు పంపుతూ పలు మోసాలకు పాల్పడే వారిని వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఈ ఈ కేంద్రాన్ని స్థానికంగా ఆరుగురు సిబ్బందితో పూర్తి సమాచారాన్ని సపోర్ట్ ను అందించే విధంగా నెలకొల్పడం జరిగిందన్నారు.ఇకపై విదేశాలకు వెళ్లదలచినవారు తప్పనిసరిగా ఈ కేంద్రాన్ని ఆశ్రయించి చట్టబద్ధంగా విదేశాలు వెళ్లేందుకు ఉన్న అవకాశాలను ఉద్యోగాలను పొందేందుకు మార్గనిర్దేశం చేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్ప్ డెస్క్ నోడల్ అధికారి బిఎల్ఎన్ రాజకుమారి,సమన్వయకర్త గోళ్ళ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.



# విజయవంతంగా నిర్వహించిన వర్చుస్ సాఫ్ట్వేర్ కంపెనీ జాబ్ మేళా

**పెనుగొండ, వజ్రభారతి, మార్చి 11, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** ఎస్ వి కె పి డిగ్రీ కళాశాల ఎంసీఏ విద్యార్థిని , విద్యార్థులకు వర్చ్యుస్ సాఫ్ట్వేర్ కంపెనీ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో 68 హాజరైనారని ఆదిమూలం కృష్ణ మాధవి, ఎ.దేవి శిరీషా, కొవ్వూరి లక్ష్మీ అపర్ణ, డి.పృథ్వీరాజ్ అనే నలుగురు విద్యార్థులు ఎంపిక చేయబడ్డారని ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.వి.అప్పారావు తెలియజేశారు. 1998-2001 విద్యా సంవత్సరంలో ఎం.సీ.ఏ విద్యను అభ్యసించిన నేరెళ్ల అరవింద్ అమెరికాలో స్థిరపడి వర్చుస్ కంపెనీని స్థాపించారు. ఈయన ఆక్సెన్సర్, శాప్లో శిక్షణపొంది జర్మనీలో ప్రముఖ పారిశ్రామిక వేత్తలతో కలిసి పనిచేసి మెక్సికో, అమెరికా, ఇండియా , దుబాయ్ లాంటి దేశాలలో తమ కంపెనీలను నెలకొల్పారు. 150 మంది ఉద్యోగస్తులతో 50 మంది క్లైంట్సతో ఈ సాఫ్ట్వేర్ కంపెనీ నడుస్తుందని,ఇప్పటివరకు మూడు ప్రోడక్టు విడుదల చేసామని దానిలో డివిన్సీ స్మార్ట్ మ్యాన్యాక్చరింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ప్రోడక్ట్ కావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. తాను చదువుకున్న కళాశాలను మర్చిపోకుండా ప్రతి సంవత్సరం నైపుణ్యం కలిగిన ఎం.సి.ఎ విద్యార్థినీ విద్యార్థులను ఎంపిక చేసే ఉద్దేశంతో తమ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారని ఆయన తెలిపారు. ప్రతీ సంవత్సరం తమ కంపెనీ జరిపే జాబ్ మేళాకు సంబంధించి ప్రాముఖ్యమైన సలహాలు సూచనలు ఇచ్చారని ప్రిన్సిపాల్ అప్పారావు తెలిపారు. వర్చుస్ కంపెనీ ద్వారా క్యాంపస్ ఇంటర్వ్యూస్ తమ కళాశాలలో నిర్వహించడం తమ విద్యార్థిని విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి సూచనలు సలహాలు ఇవ్వడం ఆనందదాయకమని వర్చుస్ కంపెనీ అధినేత అరవింద్ కు ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్.శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.

# పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఐదు రోజులు వేడుకలు




**పోడూరు, వజ్రభారతి, మార్చి 11, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఐదు రోజులు వేడుకల్లో భాగంగా రెండవ రోజు ఆచంట నియోజకవర్గం, పోడూరు మండలం పోడూరు గ్రామం లో పోడూరు మండలం జనసేన నాయకులు సౌజన్యంతో పారిశుధ్య కార్మికులు కు బియ్యం పంపిణి చేశారు . ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి పగో జిల్లా సెక్రటరీ చిట్టూరి శ్రీనివాస్ మాట్లాడుతూ గత 11 సంవత్సరాల నుండి నియోజకవర్గంలో జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఐదు రోజులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఐదురోజులా వేడుకల్లో రెండవ రోజు పారిశుధ్య కార్మికులకు బియ్యం పంపిణి చెయ్యడం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు కు అనుగుణంగా ఆయన ఆలోచనలను ఆచరణలో పెడుతూ జనసేన సైనికలు పారిశుధ్య కార్మికులు కు అండగా నిలబడటం సంతోషం గా ఉంది అన్నారు.ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ ఉమ్మడి పగో జిల్లా జాయింట్ సెక్రటరీ, పోడూరు మండలం అధ్యక్షులు రావి హరీష్ బాబు, పోడూరు గ్రామ అధ్యక్షులు బొక్కా గణపతి, మండల ఉపాధ్యక్షులు తోలేటి వేణు, విద్యాకమిటి చైర్మన్ పట్నాల నాగేశ్వరావు, మినిమంచిలి పాడు గ్రామ అధ్యక్షులు రవి,గెద్దాడ శ్రీను, వల్లూరు గ్రామ జనసేన అధ్యక్షులు కడిమి ఉమా మహేశ్వరస్వామి, గ్రామప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకులు తన్నేడి రాంబాబు, వెంకట్, ఇర్రింకి నాగరాజు, నాయుకులు తోట సాయిబాబా,ఏడిద బాలు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయండి...

## సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి

**అల్లవరం,వజ్ర భారతి,మార్చి11:** పిఠాపురం చిత్రాడలో ఈనెల 14న జరగబోవు జనసేన పార్టీ ఆవిర్భావ సభకు మన గ్రామం నుండి భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బోడసకుర్రు సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి పిలుపునిచ్చారు.బోడసకుర్రు రామాలయం వద్ద జనసేన గ్రామకమిటి రోళ్ల శ్రీను ఆధ్వర్యంలో జనసేన నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం సమావేశాన్ని నిర్వహించి ఆవిర్భావ సభ కరపత్రాలను ఆవిష్కరించారు.అనంతరం సర్పంచ్,పలువురు జనసేన నాయకులు ఆధ్వర్యంలో గ్రామంలో ప్రతి ఇంటింటికీ వెళ్లి జనసేన పార్టీ ఆవిర్భావ సభకు జనం తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మేకల ఈశ్వరరావు,పొట్టుపోతు దుర్గా రావు, రొక్కాల నాగేశ్వరరావు,అడపా సాయిబాబు,గంగ్రోతు రాజు,ఈతకోట వెంకట రమణ,పినిశెట్టి రామకృష్ణ,ముత్యాల అజయ్ రామారావు,జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



## నాడు... నేడు పథకం ద్వారా ఆగిపోయిన ప్రభుత్వ పాఠశాల

# భవన నిర్మాణాలను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు.?

**పుట్టపర్తి నియోజవర్గ ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న విద్యార్థుల సమస్యలను అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



**పుట్టపర్తి,వజ్ర భారతి మార్చి 11:-** గత వైసిపి పాలనలో నాడు నేడు ద్వారా చేపట్టిన, ప్రభుత్వ పాఠశాలల భవన నిర్మాణాలు సిమెంటు లేక ,నిధులు లేక అవి అసంపూర్తిగా నిలిచిపోయాయని , వాటిని ఈ ప్రభుత్వం ఏమైనా పూర్తిచేసే అవకాశం ఉందా అని, ఉంటే ఎప్పటిలోగా పూర్తి చేస్తారో వెల్లడించాలని, పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సభ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. విజయవాడ లో మంగళవారం జరిగిన శాసనసభ సమావేశాల ప్రశ్నోత్తరాల సమయంలో, పుట్టపర్తి నియోజకవర్గ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. నాడు నేడు ద్వారా గత వైసీపీ ప్రభుత్వంలో చేపట్టిన, ప్రభుత్వ పాఠశాలల నిర్మాణాల కారణంగా సిమెంట్ సరఫరా సక్రమంగా లేకపోవడం నిధుల సమస్యలతో, పుట్టపర్తి నియోజకవర్గం లో సుమారు 150 ప్రభుత్వ పాఠశాలల భవన నిర్మాణాలు అసంపూర్తిగా ఆగిపోయాయని, వాటికి నిధులు కేటాయించి పెండింగ్ పనులు ఎప్పట్లోగా పూర్తిచేస్తారో తెలపాలని, ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యే పల్లె సింధు రెడ్డి ఈ సందర్భంగా, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబును కోరారు.అదేవిధంగా ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎం శ్రీ) మరియు, పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్ ల్యాబ్ కింద 88 స్కూల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో, ఆ పాఠశాలలో క్రీడా మైదానాలు ,త్రాగునీరు ,తదితర మౌలిక వసతులు కల్పించడంలో గత ప్రభుత్వం వైఫల్యం అయిందని,ఈ ప్రభుత్వం ఏమైనా వాటిని పూర్తి చేసే అవకాశం ఉందా అని, ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రభుత్వాన్ని కోరారు. గత వైసిపి ప్రభుత్వం వల్ల 3,4,5 తరగతులను హై స్కూల్లో చేర్చారు. ఈ కూటమి ప్రభుత్వం వాటిని ప్రైమరీ స్కూల్స్ లో చేర్చే అవకాశం ఉందా, ఉంటే ఏ విధంగా వాటిని అమలు చేస్తారు, అదేవిధంగా ఆ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను,ఏ విధంగా భర్తీ చేస్తారో విద్యాశాఖ ద్వారా స్పష్టమైన ఆదేశాలు తెలియజేయాలని, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం ద్వారా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కోరారు.

**పెండింగ్ పనులను ఏప్రిల్ మాసం నుంచి ప్రారంభిస్తాం అర్ధాంతరంగా ఆగిన పాఠశాల భవనాలను పూర్తిచేసే బాధ్యత తీసుకుంటాం మంత్రి నారా లోకేష్**

ఈ విషయంపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమాధానం ఇస్తూ, పుట్టపర్తి నియోజకవర్గం లోనే కాకుండా రాష్ట్రంలో నాడు నేడు ద్వారా అసంపూర్తిగా నిలిచిపోయిన,అన్ని ప్రభుత్వ పాఠశాలలను ఏప్రిల్ మాసం నుంచి ప్రారంభించి, అన్ని పూర్తి చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, వీటికి 4789 కోట్లు నిధులు అవసరమవుతాయని, మంత్రి వెల్లడించారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 316 పాఠశాలలు ఉన్నాయన్నారు. అందులో ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ స్కూళ్లకు, ఫైవ్ స్టార్ రేటింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు.ఈ 5స్టార్ రేటింగ్ లో జీరో స్టార్ లో ఏమి లేవని ,1 స్టార్ లో 15 పాఠశాలలు,2 స్టార్ లో 159 ,మిగతావి 3 స్టార్ లో ఉన్నాయని మంత్రి తెలిపారు. మొదటి ప్రాధాన్యతగా వర్షానికి కారే పాఠశాల గదులను మరమ్మతులు చేపట్టడం, పాఠశాలల్లో మరుగుదొడ్లు, త్రాగినీటి సౌకర్యం పరహరి గోడలను నిర్మించడం పూర్తి చేస్తామన్నారు. ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, 117 జీవోను రద్దు చేశామని గుర్తు చేశారు. ఈ జీవో కు ప్రత్యామ్నాయంగా ఈ 5 స్టార్ రేటింగ్ విధానాన్ని ప్రభుత్వ పాఠశాలలకు తీసుకొచ్చామన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు తోపాటు,విద్యారంగ అభివృద్ధికి ఆరు లేక ఏడు సంవత్సరాలు కాలం పడుతుందని, సుమారు 13526 కోట్ల రూపాయలు నిధులు కూడా అవసరమవుతాయని, మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలలను స్థానికంగా ప్రజల సహకారంతోపాటు, ప్రజాప్రతినిధులు పాఠశాలను దత్తకు తీసుకునే విధంగా ప్రోత్సహించి, స్థానిక ప్రజల సహాయ సహకారాలతో ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.

# మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వం లక్ష్యం- బొదిరెడ్డి గోపి



**ఏలేశ్వరం, వజ్ర భారతి, ప్రతినిధి,( ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎం. రాజశేఖర్) మార్చి, 11:-** రాష్ట్రంలో మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా పనిచేసే నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అని నగర పంచాయితీ కౌన్సిలర్ బొదిరెడ్డి గోపి తెలిపారు.ఏలేశ్వరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహిళా సంఘాలు పలువురు మహిళలతో కలిసి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం మహిళలకు అన్ని విధాల అన్యాయం చేసిందని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే 2025 బడ్జెట్ సమావేశాల్లో మహిళలకు 4332 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.మహిళలకు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసింది తెలుగుదేశం ప్రభుత్వమని ప్రతి మహిళ ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఇప్పటికే 10 కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేపట్టిందని,దానిలో భాగంగా అరకు టీ వంటి కార్యక్రమాల ద్వారా మహిళలను వ్యాపార రంగాలలో భాగ్య స్వామ్యం చేయనుందని వచ్చే ఉగాదికి పి 4 అని కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిలో ఒక మహిళను పారిశ్రామికవేత్తగా తయారు చేసే విధంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.ఒక మహిళగా ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ నియోజకవర్గంలో మహిళలు,డ్వాక్రా సంఘాల పట్ల ఆమె ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పరిపాలన కొనసాగిస్తున్నారని ఈ సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్లు వాగు రాజేష్,జొన్నాడ వీరబాబు కౌన్సిలర్లు ఎండగుడి నాగబాబు,కోణాల వెంకటరమణ, ఆనంతారపు రాజు,పెంద్ర శ్రీను,సామంతుల గోపి,కోరాడ కృష్ణ,బుగతా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య కార భరోసా అందించాలి



**బాపట్ల జిల్లా (వజ్ర భారతి)మార్చి 11:** మత్స్య కారులకు అందించే మత్స్యకార భరోసా వెంటనే ఇవ్వాలని బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కొక్కిలీ గడ్డ శ్రీనివాస రాజు అన్నారు.ఇటీవల అయన జిల్లా మత్స్య కార జాయింట్ డైరెక్టర్ బీ.కృష్ణ కిషోర్ ను కలసి వెంటనే మత్స్య కార భరోసా అంద చేయాలని కోరారు. భారత వికసిత యాత్రలో కిసాన్ క్రెడిట్ కార్డుల గురించి బాపట్ల జిల్లాలో ఎంతమంది లబ్ధి చేకూరినదో తెలియపరచమనగా ఆయన దగ్గర సమాధానం లేదు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మత్స్య సంపద యోజన పథకం ఈ జిల్లాలో పూర్తిగా గాడిదప్పిందని అన్నారు. ఆ పథకానికి సంబంధించినటువంటి పాత లబ్ధిదారుల లిస్టును ఇవ్వమని కొక్కిలి గడ్డ కోరారు. లిస్టు ఇవ్వకపోవడం గమనార్హం అన్నారు. తీర ప్రాంతంలో ఉన్న రొయ్య సాగు రైతుల నుంచి కోస్టల్ ఆక్వా అథారిటీ వారు జారీ చేసే లైసెన్సులను రెన్యువల్ చేయలేదు. మత్స్య శాఖ ఉద్యోగులు ఈ లైసెన్సుల గురించి పూర్తిగా అవగాహన లేకపోవడం వలన రైతులు కేంద్ర ప్రభుత్వ పథకాలకు దూరం అవటం జరుగుచున్నది. దీనివలన రాష్ట్రంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యువజన పథకము పూర్తిగా విఫలమగుటకు కారణాలుగా ఉన్నవి అని అన్నారు. సాగర మిత్రులు , విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్లు, ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్లు , అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్, జాయింట్ డైరెక్టర్లు ఈ విషయాల గురించి పూర్తి అవగాహన లేకపోవడం చాలా హాస్యాస్పదముగా ఉన్నదన్నారు కనుక కేంద్ర ప్రభుత్వం ఈ పథకమును పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ప్రతి రాష్ట్రానికి ఒక కోఆర్డినేటర్ ను నియమించాలన్నారు. వారిద్వారా రైతులకు అందవలసిన ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకమును పర్యవేక్షించవలెనని ఆక్వా రైతులు కోరారన్నారు.గత సంవత్సరం కేంద్ర ఫిషరీస్ మంత్రివర్యులు నిజాంపట్నం హార్బర్ కు విచ్చేసిన సందర్భంలో బ్యాంకర్ల ద్వారా లబ్ధిదారులకు చెక్కు రూపేనా చెల్లిస్తామని చెక్కులు ఇప్పించడం జరిగినది. ఆ చెక్కుల తాలూకు అమౌంట్ ఈరోజు వరకు వారి ఖాతాల్లో జమ కాకపోవటం గమనించాలన్నారు. మత్స్యశాఖ గురించి పూర్తి అవగాహన లేనటువంటి వ్యక్తులు ఈ శాఖలో ఉన్నారు. అనేక విషయాలను రైతులు మా వద్ద తెలియపరచడం జరిగినది అన్నారు.ఆయనతో పాటు బిజెపి పార్టీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ అంగలకుదురు నటరాజన్, మువ్వల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మహా విష్ణు కళ్యాణ మహోత్సవం





తుని , వజ్ర భారతి , ప్రతినిధి ( మణికంఠ ) మార్చి 11: కాకినాడ జిల్లా తుని శ్రీ మహా విష్ణు కళ్యాణ మహోత్సవం తుని మండలం టీ తిమ్మాపురం గ్రామంలో శ్రీ మహా విష్ణు దేవస్థానం నందు ఆలయ ధర్మకర్త పాల్నాటి శేషగిరిరావు ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ నారాయణల వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజామునండి నుండి స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తాళమేల కోలాటల తో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పాల్నాటి శేషగిరిరావు సుధా దంపతులచే స్వామి అమ్మవార్లకు కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని వీక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేసి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.



## గల్ఫ్ ఏజెంట్ల మోసాలు ఇక చెక్ జిల్లా కలెక్టర్ .. ఆర్ మహేష్ కుమార్ తెలిపారు

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వజ్రభారతి ప్రతినిధి జి శ్రీనివాసరావు మార్చి 11, అమలాపురం :** స్థానికంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించక విదేశాలకు వలస వెళ్లి తమ కుటుంబాలను పోషించుకోదలచిన వారికి అన్ని విధా %శ్రీ%ల సౌకర్యవంతమైన చట్టబద్ధంగా మార్గ నిర్దేశం చేసేందుకు స్థానిక కలెక్టరేట్లో విదేశీ వ్యవహారాల హెల్ప్ డెస్క్ (కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్) ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు విదేశీ వ్యవహారాల హెల్ప్ డెస్క్ ను ఆయన జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి, డిఆర్ఓ బిఎల్ఎన్ రాజకుమారి, ఆర్డీవోలు కె మాధవి, పి శ్రీకర్, డి అఖిల లు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నుండి విదేశాలకు వలస వెళ్లి జీవనోపాదులు పొందాలనుకునేవారికి అన్ని విధాల చట్టబద్ధంగా విదేశాలలో ఉన్న అవకాశాలు పాస్ పోర్టు వీసాలు పొందేందుకు గల మార్గాలను సూచించడంతోపాటు అన్ని విధాల గైడెన్స్ ఇస్తూ ఎటువంటి మోసాలకు గురికాకుండా సురక్షితంగా ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ఈ కేంద్రం ఒక వరంగా నిలుస్తుందన్నారు. విదేశాలకు వెల్లదలచిన వారు విదేశాలకు వెళ్లి తిరిగి వచ్చిన వారు మరల తిరిగి వెళ్ళేందుకు ఈ కేంద్రం తగిన చట్టబద్ధత కలిగిన సహకారాన్ని సలహాలను అందిస్తుందన్నారు. గతంలో ఏజెంట్లు సంస్థలు తరపున విదేశాలకు వెళ్లి ముందుగా సూచించిన ఉద్యోగం కాకుండా వెట్టి చాకిరీ పనులకు నియమించడం జరిగేదని అదే విధంగా సందర్భన వేషాలతో ఏజెంట్లు పంపుతూ పలు మోసాలకు పాల్పడే వారిని వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఈ ఈ కేంద్రాన్ని స్థానికంగా ఆరుగురు సిబ్బందితో పూర్తి సమాచారాన్ని సపోర్ట్ ను అందించే విధంగా నెలకొల్పడం జరిగిందన్నారు. ఇకపై విదేశాలకు వెళ్లదలచినవారు తప్పనిసరిగా ఈ కేంద్రాన్ని ఆశ్రయించి చట్టబద్ధంగా విదేశాలు వెళ్లేందుకు ఉన్న అవకాశాలను ఉద్యోగాలను పొందేందుకు మార్గనిర్దేశం చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ డెస్క్ నోడల్ అధికారి బిఎల్ఎన్ రాజకుమారి, సమన్వయకర్త గోళ్ళ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో .. మహిళా సాధికారత



**నరసాపురం , వజ్రభారతి, మార్చి 11, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా సాధికారత నిమిత్తం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా నర్సాపురం పట్టణ అధ్యక్షురాలు కొలచన శ్రీ పద్మ, మాజీ టీడీపీ కౌన్సిలర్ తిరుమాని శశిదేవి, మాజీ టీడీపీ కౌన్సిలర్ బొర్రా చిన్నాయమ్మ,మాజీ టీడీపీ ఎంపీటీసీ దొంగ రామలక్ష్మి,టీడీపి సీనియర్ నాయకురాలు బస్వాని నాగమణి, పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి కొల్లు పెద్దిరాజు, మాజీ వైస్ చైర్మన్ అధికారి అనంతరామారావు, 31వ వార్డు కౌన్సిలర్ పాలూరి నరసింహారావు, మాజీ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు, తుమ్మలపల్లి లక్ష్మీ నారాయణ, పేంద్ర శ్రీను,మావూరి ఆనంద, తిరుమాని రాజు, ఎండి మౌలాలి ఖాన్,కోరాడ పాపారావు, నాగిడి రాంబాబు, మైలబత్తుల రాజేష్, , తదితరులు పాల్గొన్నారు

## రేషన్ లబ్ధిదారులకు వాహనాల ద్వారా ఇంటి వద్దకే రేషన్ అందేలా చర్యలు తీసుకోవాలి

**తహాసీల్దార్ కు వినతిపత్రం అందచేసిన సీపీఐ నాయకులు**



ఓడి చెరువు,వజ్ర భారతి మార్చి 11:-శ్రీ సత్య సాయి జిల్లా ఓడి చెరువు మండల వ్యాప్తంగా, ఉన్నటువంటి బియ్యం సరఫరా వాహనాల ద్వారా, లబ్ధిదారులకు ఇంటి వద్దకే రేషన్ అందించేలా చర్యలు తీసుకోవాలని,సీపిఐ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ అనంతాచారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీపిఐ నాయకులు మాట్లాడుతూ,రేషన్ సరఫరా చేసే వాహనాలకు ప్రభుత్వం ప్రతినెల బిల్లులు చెల్లిస్తోందని,కానీ ఒక్క వాహనం కూడా ఇంటివద్దకు రెషన్ సరఫరా చేయడంలేదని, రేషన్ సరఫరా వాహనదారులు మాత్రం యదేచ్ఛగా బిల్లులు దండుకుంటున్నారని,వాహనాల ద్వారా లబ్ధిదారులకు ఇంటివద్దకే రేషన్ అందేలా చర్యలు తీసుకోవాలని,రేషన్ షాపు నిర్వాహకులు కూడా ఇష్టానుసారంగా రేషన్ పంపిణీ చేస్తున్నారని,బఫర్ సమస్య ఉందనే సాకుతో చాలామందికి రేషన్ అందించట్లేదని, మండల వ్యాప్తంగా ఉన్న రేషన్ లబ్ధిదారులకు ప్రతి నెల సక్రమంగా రేషన్ అందేలా, చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ ని కోరారు.ఈ కార్యక్రమంలో సీపిఐ నాయకులు డి ఆంజనేయులు, యమ్ చలపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు లో పని చేసిన ఎస్సై హరి ప్రసాద్ పై కేసు నమోదు

## "పోలీసులు అధికారం చేతిలో ఉంది కదా అని దొంగ కేసులు కడితే శిక్ష తప్పదు".

## అక్రమంగా దొంగ కేసులు కట్టే పోలీసులకు గుణపాఠం చెప్పిన కోర్టు.

## నేరం జరగకుండానే బాధితులపై తప్పుడు కేసు బనాయించిన . ఎస్సై హరిప్రసాద్.

## "పోలీస్ అధికారులు రాసేది అన్ని దొంగ కేసులే" అని గుసగుసలాడుతున్న ప్రజలు.

## బాధితులకు న్యాయం జరగడంతో ఆనందం హర్షం వ్యక్తం చేసిన. బాధితులు వెంటపురం వీరేష్.

## సామాన్యులకు కూడా న్యాయం జరుగుతుందని ఆనందం హర్షం చేసిన . ఎమ్మిగనూరు పట్టణ ప్రజలు.



**ఎమ్మిగనూరు మర్చి 11,వజ్రబారతి (కర్నూలు జిల్లా ఇంచార్జి కే. పద్మావతి ):** ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ స్టేషన్ లో ఎస్.ఐ గా పనిచేసిన కే .హరి ప్రసాద్ పై కోర్టు విచారణ నిమిత్తం కేసు పరిగణలోకి తీసుకుంది. 2017 వ సంవత్సరంలో వెంకటాపురం కు చెందిన కురువ చిన్న ఈరన్న, కురువ వీరేష్, కురువ వీర నాగుడు పై క్రైమ్ నెంబర్ 69/2017 గా కేసు నమోదు చేశారు. ఈ కేసు తమపై అక్రమంగా బనాయించారని,అసలు నేరమే జరగకోకుండా తమపై కేసు నమోదు చేశారని అప్పట్లోనే బాధితులు పై అధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కేసు విచారణలో ఎమ్మిగనూరు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఎస్.ఐ కే. హరి ప్రసాద్ తను నేరం జరిగిన స్థలానికి వెళ్లకుండానే నేర విచారణ ( ఇన్వెస్టిగేషన్ ) చేశానని ఒప్పుకోవడం జరిగింది. దీనిపై బాధితులు ఎమ్మిగనూరు కోర్టులో సిఎఫ్ఆర్ నెంబర్ 340 /21 కేసు వేశారు . దీనిపై గత నెల 18 - 02 - 2025న విచారణ చేసిన కోర్టు నేరం జరిగినట్టు ప్రాథమికంగా తెలుస్తూ వుంది కాబట్టి మరియు మరింత లోతైన విచారణ అవసరం అని పి ఆర్ సి నెంబర్ 1/2025 గా సెక్షన్ 211, 499,500 గా నమోదు చేసి, విచారణ చేపట్టింది. ఈ కేసులో అప్పటి ఎమ్మిగనూరు,ప్రస్తుత ఆళ్లగడ్డ రూరల్ ఎస్.ఐ. అయిన హరి ప్రసాద్ పైన వెంకటాపురం కు చెందిన కురువ రంగన్న, కురువ చిన్న నరసమ్మ , వీర నాగుడు , బోయ లక్ష్మి ల పై కోర్టు విచారణకు నిర్ణయించింది. తమపై తప్పుడు కేసు బనాయించి తమను వేదనకు గురి చేసిన వారిపై విచారణ జరుపుతామని కోర్టు నిర్ణయించడంతో బాధితులు సంతోషం వ్యక్తపరిచారు. పోలీసులు అధికారం చేతిలో ఉంది కదా అని తప్పుడు కేసులు పెడితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని కోర్టు మరోసారి రుజువు చేసింది. సామాన్య ప్రజలకు కూడా న్యాయం జరుగుతుందని, ఎమ్మిగనూరు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



## జిల్లా మలేరియా అధికారిగా నక్కా వేంకటేశ్వరరావు

అమలాపురం వజ్ర భారతి,మార్చి 11:డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలేరియా అధికారిగా నక్కా వెంకటేశ్వరరావు మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొరకు జాయినింగ్ నివేదికను సమర్పించి,పదవి బాధ్యతలు స్వీక రించారు.అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్,జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు.వెంకటేశ్వరరావు ఉమ్మడి తూర్పుగోదావరి ఏజెన్సీ జిల్లా మలేరియా కార్యాలయం లోను,తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి నుండి పదోన్నతి పై సీనియర్ ఎంటోమొలజిస్ట్,ఎఫ్ ఆర్ టి సి కాకినాడ నుండి ఆంధ్రప్రదేశ్ కమీషనర్ అఫ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్,విజయవాడ ఉత్తర్వులు మేరకు ఇంచార్జి జిల్లా మలేరియా అధికారిగా నక్కా వెంకటేశ్వర బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని సబ్ యూనిట్ ఆఫీసర్స్ అందరు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లాలోని నిర్మానుషమైన ప్రదేశాలలో డ్రోన్ లతో నిఘా

## జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్



**బాపట్ల జిల్లా (వజ్ర భారతి) మార్చి 11:** బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చెయ్యడానికి నిర్మానుషమైన ప్రదేశాలలో నిఘా ఉంచడం కోసం డ్రోన్ లను వినియోగిస్తున్నారు. డ్రోన్ ల సహాయంతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిని గుర్తించి అదుపులోకి తీసుకోవడం జరుగుతుంది. బాపట్ల జిల్లా చుండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని యడ్లపల్లి గ్రామంలోని మారుమూల ప్రదేశంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో చుండూరు ఎస్సై రహిమాన్ వారి సిబ్బంది ఆ ప్రదేశానికి చేరుకున్నారు. మారుమూల ప్రాంతం అవడంతో పేకాట ఆడుతున్న ప్రదేశాన్ని గుర్తించడం కష్టతరంగా మారడంతో ఆ ప్రాంతంలో డ్రోన్ ను ఎగురవేసి దట్టమైన చెట్ల మధ్య పేకాట ఆడుతున్న వారిని గుర్తించి 10 మందిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. జిల్లాలో అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు నిర్మానుష్య ప్రదేశాలలో నిఘా కోసం డ్రోన్ లను వినియోగిస్తున్నామని, ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## త్రాగునీరు కొరకు చెరువు మరియు ట్యాంకు సదుపాయం కల్పించండి

### బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ



**బాపట్ల జిల్లా (వజ్ర భారతి) మార్చి 11:** మంగళవారం అసెంబ్లీ సమావేశాల్లో మన బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మన మున్సిపాలిటీలో మంచినీళ్ల కోసం మనం పడుతున్న బాధను అసెంబ్లీ సాక్షిగా ఈరోజు ప్రస్తావించారు సగటున ప్రతి మనిషికి 135 లీటర్లు ఇవ్వవలసి ఉండగా ఇప్పుడు మనం 60 లీటర్లు మాత్రమే ఇవ్వగలుగుతున్నాము ముఖ్యంగా వేసవికాలంలో రోజు మార్చి రోజు మాత్రమే.. మంచినీళ్లు ఇవ్వగలుగుతున్నాం. కాబట్టి మనకు రెండవ చెరువు ట్యాంకుల ఆవశ్యకత గురించి వివరించి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దృష్టికి అధ్యక్షుల వారి ద్వారా తెలియజేస్తున్నాను 100 ఎకరాలలో చెరువును ట్యాంకులు గాను గ్రాంట్ ఇవ్వవలసిందిగా కోరడం జరిగింది.

## బోడసకుర్రులో ఉచిత కంటి వైద్య శిబిరం

అల్లవరం వజ్ర భారతి,మార్చి11బీబోడసకుర్రు గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అధ్యక్షతన రాజమండ్రి నేత్రా కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.గ్రామంలో ప్రజలకు కంటి వైద్యులు పరీక్షలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అడపా వెంకటేశ్వర రావు,మండల టీడీపీ యూత్ అధ్యక్షులు ముత్యాల బాబి,జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు రోళ్ల శ్రీనివాసరావు,పాటుపోతు దుర్గారావు,తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 15వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తణుకు రాక కోసం ఏర్పాట్లు



తణుకు , వజ్రభారతి, మార్చి11, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి : స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 15 న శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలోని తణుకు పట్టణంలో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి సి.నాగరాణితో కలిసి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి లు మంగళవారం సమీక్షించారు హెలిప్యాడ్ ప్రాంతాన్ని, సభ ప్రాంగణాన్ని, ముఖ్యమంత్రి కాన్వాయ్ ప్రయాణించు రహదారి మార్గాన్ని, పార్కింగ్ ప్రాంతాలను , ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో పర్యటించి, భద్రతా పరమైన అంశాలపై పోలీసు అధికారులకు ఎస్పి నయీం అస్మి సూచనలు ఇచ్చారు. అనంతరం రెవెన్యూ , పోలీసు , ఇతర శాఖల అధికారులతో ఎర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గౌరవ ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు సమిష్టిగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.సీఎం పర్యటన సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు ఏవిధమైన ఇబ్బంది కలగకుండా నిర్దిష్ట ప్రణాళికతో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి , జిల్లా అదనపు ఎస్పీ వి. భీమారావు , తాడేపల్లి గూడెం సబ్ డివిజన్ డీఎస్పీ డి.విశ్వనాథ్ , జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి.పుల్లారావు , తణుకు రూరల్ ఇన్స్పెక్టర్ బి.కృష్ణ కుమార్ , ఇతర రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి : ఎస్ఐ బి.మల్లికార్జున రెడ్డి

ఓడి చెరువు,వజ్ర భారతి మార్చి 11:-శ్రీ సత్యసాయి జిల్లా ఓడి చెరువు పోలీస్ స్టేషన్ పరిధిలోని,కదిరి హిందూపురం ప్రధాన రహదారిలో ఎస్ఐ బి.మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో, మంగళవారం వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ సందర్బంగా ఎస్ఐ వాహనదారులతో మాట్లాడుతూ, హైకోర్టు ఆదేశాల ప్రకారం వాహనాల కొత్త చట్టాలు,వాహనదారులు తూచ తప్పక పాటించాలని,నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు తప్పవని పేర్కొన్నారు.ప్రతి వాహనాన్ని ఆపి రికార్డులు పరిశీలించారు.హెల్మెంట్ లేని వారికి,రికార్డులు సరిగా లేని వాహనాలకు జరిమానా విధించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ మల్లికార్జున రెడ్డితో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2 వ తేదీ నుంచి జిల్లా స్థాయి జై భీమ్ ప్రీమియర్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వజ్ర భారతి ప్రతినిధి జి శ్రీనివాసరావు మార్చి 11: అమలాపురంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకుని అమలాపురంలోని జిఎంసి బాలయోగి స్టేడియంలో ఏప్రిల్ 2 వ తేదీ నుంచి జిల్లా స్థాయి జై భీమ్ ప్రీమియర్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ నిర్వహించనునట్లు నిర్వాహకులు తెలియజేశారు...ఈ మేరకు మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా లోగోను ఆవిష్కరించారు...ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన జట్లకు మొదటి బహుమతిగా 50,000 రెండో బహుమతిగా 25000 మూడో బహుమతిగా 10,000 అందజేయనున్నట్లు నిర్వాహకులు కుమ్మరి అభి, పెయ్యల సాయి, బడుగు అర్జున్ తెలియజేసారు....

## "చలో పిఠాపురం"12 జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభకు భారీగా తరలి రావాలి

### జనసేన పోలవరం మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని..



**పోలవరం మార్చి 11 ( వజ్రభారతి):** జనసేన పార్టీ 12 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పిఠాపురంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు పోలవరం మండలంలోని జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, ప్రజలు భారీగా తరలి రావాలని జనసేన పార్టీ పోలవరం మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని పిలుపునిచ్చారు. మార్చి 14వ తేదీన "చలో పిఠాపురం" జనసేన పార్టీ 12 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పోలవరం మండలం కన్నాపురం క్రాస్ రోడ్ సమీపంలో ఉన్న ఎస్ ఎస్ ఎస్ కళ్యాణమండపంలో మంగళవారం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదేశాలతో జనసేన పార్టీ పోలవరం మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని అధ్యక్షతన జనసేన నాయకులు కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వణపర్తి చిన్ని మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భవించి 11 సంవత్సరాల పూర్తి చేసుకుని 12వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా పిఠాపురంలో ఏర్పాటు చేసిన 12వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం భారీ బహిరంగ సభకు ప్రతి ఒక్కరూ తరలి రావాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ స్థాపించిన నాటి నుండి నిస్వార్థంగా రాజకీయం చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ పార్టీ బలోపేతానికి , కార్యకర్తల భవిష్యత్తు కోసం ఎంతగానో కష్టపడ్డారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. అధికారం చేపట్టిన తర్వాత జరిగే మొట్టమొదటి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభ చలో పిఠాపురం కు భారీ సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పోలవరం మండలం ఉపాధ్యక్షులు తెలగం శెట్టి రాంప్రసాద్, సీనియర్ నాయకులు కొణతాల ప్రసాద్, అనిశెట్టి రాదయ్య, వీధి కిషోర్, లోవిశెట్టి వీరబాబు, కుడిదల శ్రీను, మామిడిపల్లి స్వాతి, మామిడిపల్లి వరప్రసాద్, కురసం రమేష్, వారాడి సత్తిబాబు, కరిబండి రాజు, జనసేన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉచిత ఇసుక ఇస్తామని కూటమి

## శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్..

అమలాపురం,అల్లవరం వజ్ర భారతి,మార్చి11బీఉచిత ఇసుక ఇస్తామని కూటమి ప్రభుత్వం మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందని,శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో బొమ్మి ఇజ్రాయిల్ ఉచిత ఇసుక విధానం,ఇసుక అక్రమ తవ్వకాలపై ఆంధ్రప్రదేశ్ గనులు భూగర్భ జలాల శాఖ మంత్రి కొల్లు రవీంద్రను ప్రశ్నించడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు.సూపర్ సిక్స్ లో భాగంగా ఉచిత ఇసుక విధానం అమలులోకి వచ్చినప్పటికీ రాష్ట్రంలో వినియోగదారుడికి ఇసుక అందని ద్రాక్షగాని మిగిలిపోయిందని,గోదావరి, కృష్ణ,పెన్న వంటి నదీ పరివాహ ప్రాంతాల్లో సరైన అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలు చేపట్టారని,దీనివల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం ఏర్పడుతుందని తద్వారా తీవ్రమైన వరదలు సంభవిస్తాయని తెలియజేశారు.ప్రస్తుత ప్రభుత్వం సీనరెజ్ రూపంలో టన్నుకు 246 రూపాయలు వసూలు చేస్తూ ప్రతి మనిషికి గరిష్టంగా 20 టన్నులు ఉచిత ఇసుక రవాణా సౌకర్యం కల్పించింది.కానీ స్టాక్ పాయింట్లు జిల్లాలో తక్కువ స్థాయిలు ఇవ్వటం వల్ల ట్రాన్స్పోర్ట్ చార్జీలు పెరిగిపోయి వినియోగదారుడి వద్ద ఎక్కువ మొత్తంలో వసూలు చేస్తున్నారు. రాష్ట్రంలో 10 శాతం మాత్రమే ఆన్లైన్లో బుక్ చేస్తుంటే మిగతా 90% లారీలు అక్రమార్కుల చేతిలో ఇసుక అక్రమ రవాణా జరుగుతుంది.జిల్లాలోని అధికారులు,రాజకీయ నాయకులు కుమ్మక్కై అక్రమ ఇసుక ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని అన్నారు.అధికారులు,రాజకీయ నాయకులు ఇసుక దందాల ద్వారా వందల కోట్ల వ్యాపారం చేస్తున్నారని,మన రాష్ట్రంలో ఇసుక వ్యాపారం విచ్చలవిడిగా జరుగుతూ ఉన్నప్పటికీ తూతూ మంత్రంగా అక్కడక్కడ నామమాత్రంగా కేసులు నమోదు చేస్తున్నారు.రవాణా చార్జీలు, నిర్వహణ చార్జీలు (ఆపరేషనల్ కాస్ట్), జీఎస్టీ వసూలు చేస్తుండటం, అవి ఒక్కోచోట ఒక్కోరకంగా ఉండటం సమస్యను తీవ్రతరం చేశాయి.చాలాచోట్ల నిర్వహణ చార్జీలు.రవాణా చార్జీలతో సమానంగా ఉంటున్నాయి.కొన్ని స్టాక్ పాయింట్లలో నిర్వహణ చార్జీలే ఎక్కువగా వసూలు



చేస్తున్నారు. ఉచితంగా ఇవ్వడమే ప్రధాన లక్ష్యం అనుకుంటే నిర్వహణా చార్జీల భారం నుంచి సామన్యుడికి ఉపశమనం కలిగించాల్సిన అవసరం ఉంది. ఇసుక ఉచితమైనప్పుడు జీఎస్టీ ఎందుకన్నది మరో కీలక ప్రశ్న, ఇప్పటికైనా ఇసుక విధానంపై వస్తున్న ఆరోపణలు పరిగణలో తీసుకొని,పేద ప్రజలను వినియోగదారులకు నిజమైన ప్రయోజనం కలగాలంటే క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచి అక్రమ ఇసుకకు అడ్డుకట్ట వేసి వినియోగదారునికి ఇసుకను ఉచితంగా అందజేయాలని ఇజ్రాయిల్ కోరారు.

# ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ సివేరి దొన్ను దొర పుట్టినరోజు వేడుకలు.

సివేరి దొన్ను దొర కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన

పోలవరం నియోజకవర్గం టిడిపి ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు కొవ్వాసు విజయనాయక్,

జి ఎస్ ఎస్ డైరెక్టర్ మేదర రవికుమార్,

పోతరాజు నరేష్ చౌదరి..





పోలవరం మార్చి 11 (వజ్రభారతి): అరకు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్,విజయనగరం జోన్ ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ సివేరి దొన్ను దొర పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘటన జరిగాయి. ఈ కార్యక్రమానికి అరకులోని ఆయన స్వగృహనికి పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు కొవ్వాసు విజయనాయక్, జి ఎస్ ఎస్ డైరెక్టర్ మేదర రవికుమార్, పోతరాజు నరేష్ చౌదరి లు సివేరి దొన్ను దొర పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని పుష్పగుచ్చాలు అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పోలవరం టీడీపీ నియోజకవర్గ నాయకులు విజయనగరం జోన్ ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కు ఆనందాన్ని,ఆరోగ్యాన్ని విజయాన్ని సంతోషాన్ని తీసుకురావాలని, ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆయన లక్ష్యాలను చేరుకోవాలని, కలలన్నీ నెరవేరాలని జీవితం ఆనందంతో నిండిపోవాలని ఆకాక్షిస్తున్నట్లు పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు కొవ్వాసు విజయనాయక్ తెలిపారు.

# కుటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలి

**భీమవరం, వజ్రభారతి, మార్చి 11:** పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ తక్షణమే అమలు జరిపి పేదల స్వంత ఇంటికల నెరవేర్చాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. సీపీఐ, ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అర్హులైన పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని కోరుతూ మంగళవారం పట్టణంలోని లంకపేట, దుర్గాపురం తదితర ప్రాంతాల్లో ఇళ్ళులేని నిరుపేదల చేత ఇళ్ల స్థలాలకై వ్యక్తిగత అర్జీలను పూర్తి చేయించారు. ఈ సందర్భంగా కోనాల మాట్లాడుతూ కూటమి సర్కారు అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు కావస్తుందని వారు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేదలు స్వంత గృహాలు లేక అద్దె ఇళ్ళకు నెలకు ఐదు నుంచి ఆరు వేల రూపాయలు అద్దెలు చెల్లించలేక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు. పేదలు అద్దె ఇళ్ళల్లో కాకుండా స్వంత ఇళ్ళలో వుండే పరిస్థితి కల్పిస్తే ప్రతీ పేద కుటుంబానికి నెలకు ఐదు నుంచి ఆరు వేల రూపాయలు వరకు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. తక్షణమే పేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. గతంలో జగన్ ఇచ్చిన ఇళ్ల స్థలాలు బాత్ రూములకు కూడా చాలవని అప్పుడు చంద్రబాబు విమర్శించారని, మాట నిలబెట్టుకుని జగనన్న నివేశనా స్థలాల లబ్ధిదారులకు కూడా పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోనాల డిమాండ్ చేశారు. ఇంటి



నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోనాల డిమాండ్ చేశారు. ప్రతీ పేద కుంటుంబం ఇంటి స్థలం పొందే వరకు పోరాటం నిర్వహిస్తామని కోనాల స్పష్టం చేశారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాంప్రసాద్, ఏపీ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి, పెద్ద సంఖ్యలో అర్జీదారులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్ బోల్తా 9 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలు

**క్షతగాత్రులను పరామర్శించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్**



**జగ్గంపేట, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) మార్చి, 11:-** జగ్గంపేట మండలం కాండ్రేగుల గ్రామంలో జగ్గంపేట స్వామి వివేకానంద స్కూల్ కు చెందిన బస్సు బోల్తా, బస్సు బోల్తా పడిన సమయంలో 13 మంది విద్యార్థులు బస్సులో ఉండగా 9 మందికి స్వల్ప గాయాలయ్యాయి. హుటా హుటిన జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడంతో అందులో ఒక విద్యార్థికి చెయ్యి కి తీవ్ర గాయం కావడంతో రాజమండ్రి సాయి హాస్పిటల్ కు తరలించారు. విషయం తెలుసుకున్న కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ హుటా హుటిన జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించి ఆసుపత్రి వైద్యులను మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. బస్సు బోల్తా ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, జీను మణిబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, మండపాక అప్పన్న దొర, నలమాటి ఆనంద్, కొండ్రోతు శ్రీను, కోడూరి రమేష్, రీసు రమణ, నండ్లచిరంజీవి, చందక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# యువతను నాశనం చేసి ఇప్పుడు నిరసనలా?

## వైసీపీ దుష్టపాలనను యువత అంతం చేశారు

## జగన్ తీరుపై ఎమ్మెల్యే నెహ్రూ అసహనం



కాకినాడ, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) మార్చి 11: వైసీపీ సాగించిన అరాచక పాలనకు రాష్ట్రంలోని యువత చరమగీతం పాడి జగన్ ప్రభుత్వానికి ప్రతిపక్ష హోదా పాత్ర లేకుండా చేశారని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ) అన్నారు. జగన్ దుష్ట పాలనకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు పనిచేసి ఎన్డిఏ కూటమి పార్టీల అభ్యర్థులకి అత్యధిక మెజార్టీలు ఇచ్చారని నెహ్రూ చెప్పారు. ఈనెల 12వ తేదీన జగన్ చేపట్టబోయే ఫీజు పోరుపై నిరసన చేసే హక్కు లేదన్నారు. మంగళవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో నెహ్రూ విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఎన్డీఏ ప్రభుత్వం చేయటం లేదని నిరసిస్తూ దానిపై జగన్ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా 12వ తేదీన చేపట్టబోయే నిరసనపై ఆయన అభ్యంతర వ్యక్తం చేశారు. సీఎంగా పాలించిన ఐదేళ్లలో అరాచక పాలన సాగించాలని ఫీజు రీయింబర్స్మెంట్లు ఆయా విద్యా సంస్థలకు 4270 కోట్లు అప్పు ఉంచారని దానిని తమ ఎన్డీఏ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత 700 కోట్ల రూపాయలు విడుదల చేసి విద్యార్థుల సంక్షేమానికి పెద్ద పేట వేసిందన్నారు. అలాగే 16వేలకు పైగా డీఎస్సీ పోస్టులను విడుదల చేసామని చెప్పారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నా సంక్షేమాన్ని మాత్రం కొనసాగిస్తామని చెప్పారు. జగన్ హయాంలో యువతకు ఏం చేశారో చెప్పాలని ధర్నా పిలుపునిస్తే గృహనిర్బంధాలు చేయడంతో పాటు జైల్లో పెట్టేవారన్నారు. ప్రతిపక్ష పాత్ర ఇస్తేనే అసెంబ్లీకి వస్తాననడం సరికాదని గతంలో అసెంబ్లీలో బోడేపూడి వెంకటేశ్వరరావు, చంద్ర రాజేశ్వరరావు, పి జనార్ధన్ రెడ్డి వాళ్లు సమస్యలపై అసెంబ్లీలో లేవనెత్తిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. దుష్ట పాలనకు సమాధి కట్టిన జగన్ మారకపోవడం అవివేకతనానికి నిదర్శనం అని చెప్పారు. 2014 ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం 16లక్షల మందికి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తే 2019లోని వైసీపీ ప్రభుత్వంలో కేవలం 9 లక్షల మందికి ఫీజు రీఎంబర్స్ ఇచ్చారని నెహ్రూ చెప్పారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పిన జగన్ ఒక్క జాబ్ కేలండర్ కూడా విడుదల చేయకుండా యువజన మోసం చేశారన్నారు. అన్ని సంక్షేమ పథకాలు టీడీపీ కూటమి ప్రభుత్వ హయాంలో అమలు చేస్తామని నెహ్రూ చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు ఎండీ జహీరుద్దీన్ జిలానీ, చప్పిడి వెంకటేశ్వరరావు, ఉండవల్లి వీర్రాజు, నురుకుర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడి మోకాలు శాస్త్ర చికిత్స చేయించుకుంటున్న వీరవల్లి విష్ణుకు నాలుగు లక్షల రూపాయలు ప్రభుత్వ సహాయం

## ఎల్ ఓ సి లెటర్ అందించిన జ్యోతుల నవీన్



జగ్గంపేట, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) మార్చి 11:స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో గోకవరం మండలం కామరాజుపేట గ్రామానికి చెందిన వీరవల్లి విష్ణుకు నాలుగు లక్షల రూపాయలు మోకాలు శాస్త్ర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఎల్ వో సి లెటర్ ను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతుల మీదుగా విష్ణు కుమారుడు శ్రీనుకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ మా నాన్నగారు సంవత్సరం కాలం క్రితం రోడ్డు ప్రమాదంలో మోకాలు బాగా దెబ్బతిన్న కారణంగా హైదరాబాద్ లో గల అమర్ హాస్పిటల్ లో మోకాలు చిత్ర చికిత్స కు నాలుగు లక్షల రూపాయలు అవసరమవుతాయని చెప్పడం వెంటనే జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను కలిసి విషయం చెప్పగా ఆయన వెంటనే స్పందించి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడంతో వారు మా నాన్నగారి చికిత్సకు అవసరమైన డబ్బులు ఏర్పాటు చేసేందుకు ఈరోజు ఎల్ఓసి లెటర్ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్ బాబు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, ఉంగరాల రాము, పరిమి బాబు, వీరం రెడ్డి కాశిబాబు, బుర్రి సత్తిబాబు, అనుకుల శ్రీకాంత్, దేవరపల్లి మూర్తి, బస్వా చిన్న బాబు, బద్ది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిల్లంగిలో నందీశ్వరుని తృతీయ వార్షికోత్సవం సందర్భంగా విశేష పూజలు



**కిర్లంపూడి, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) మార్చి, 11:-** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో వేంచేసియున్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో ఏకాదశీ పర్వదినాన్ని పురస్కరించుకొని నందీశ్వరుని తృతీయ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి తెల్లవారుజామున నుండి విశేష పంచామృత అభిషేకాలు,నందీశ్వరునికి సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి ఏడు గంటల వరకు వేద పండితులచే భక్తులు సమక్షంలో విశేష పంచామృత అభిషేకాలు భజన గీతాలు మొదలగు కార్యక్రమాలు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ కార్యక్రమమానికి చిల్లంగి గ్రామ ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేసారు.

# ఎస్సీ ఎస్టీల వాణిజ్య పంటల తోడ్పాటుకు రూ. 44 లక్షల కేటాయింపు డైరెక్టర్ యం. శేషుమాధవ్




**రాజవొమ్మంగి, వజ్ర భారతి, మార్చ్ 11. (కేవిడి ప్రభాస్):** రాజమహేంద్రవరంలో గల కేంద్ర పోగాకు పరిశోధనా సంస్థ గత ఐదు నెలలు క్రితం జాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోధనా సంస్థగా రూపాంతరం చెందిందని డైరెక్టర్ డా.మాగంటి శేషుమాధవ్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు వాణిజ్య పంటల సాగు, శిక్షణ నిమిత్తం కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది రూ 44 లక్షలు సంస్థకు అందజేయగా వారికి వ్యవసాయ సాంకేతిక అభివృద్ధి కోసం రసాయినిక ఎరువులు, వ్యవ సాయ పనిముట్లు, అభివృద్ధి చేసిన అధిక దిగుబడి ఇచ్చిన వంగడాలు, ఇతర సాంకేతిక శిక్షణఅందజేస్తున్న ట్లు డైరెక్టర్ డా. శేషుమాదవ్ డైరెక్టర్ తెలిపారు.మంగళవారం జడ్డంగి గ్రామంలో జీడిమామిడి సాగు చేసే 50 మంది గిరిజన రైతులకు ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల్లో భాగంగా ఒక్కో రైతుకు యూరియా, పోటాష్ ఎరువుల పంపిణీ కార్యక్రమం సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అధ్యక్షతన జరిగింది. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ 1947 సం. లో రాజమహేంద్రవరం లో కేంద్ర పొగాకు పరిశోదనా సంస్థ వలన పొగాకు రైతులకుసాంకేతిక సలహాలు, శిక్షణ ద్వారా ప్రోత్సహించడం జరిగేదన్నారు. పొగాకు వలన రూ.75 వేల కోట్లు మేరకు వ్యాపార లావాదేవీలు జరిగే వని తెలిపారు. సి. టి. ఆర్. ఐ పరిశోధనా కేంద్రాలు ఉన్న జీలుగుమిల్లి, గుంటూరు, కందుకూరు, హున్స్యూర్ వేదసందూర్, దిన్ హట ప్రాంతాల్లో మిర్చి, పసుపు, అశ్వగంద సాగు పరిశోధనలతో బాటు గిరిజన రైతులకు శిక్షణ, సాగు ప్రోత్సాహం, మార్కెటింగ్ సౌకర్యం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మహిళలకు. చిన్న పరిశ్రమల తోడ్పాటు విషయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడం జరుగుతుందన్నారు. పసుపు సాగు చేసే ఆసక్తి గల గిరిజన రైతులు రాజమహేంద్రవరంలో గల కార్యాలయంలో సంప్రదించవచ్చు నని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, డైరెక్టర్ మాగంటి శేషుమాధవ్, టి. ఎస్. పి. చైర్ పర్సన్ ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త డా. కె. సుమన్ కల్యాణి, జడ్పిటీసి వడుగుల జ్యోతి, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, ఎంపిటిసి కానేం అచ్చియ్యమ్మ, ఉపసర్పంచ్ లోతా దుర్గ, 70 మంది గిరిజన రైతులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే శిరీష దేవికి పాలాభిషేకం

**రాజవొమ్మంగి, వజ్ర భారతి, మార్చ్ 11. (కేవిడి ప్రభాస్):** అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఎమ్మెల్యే శిరీష దేవికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈరోజు శాసనసభలో గిరిజనేత్రుల పక్కా గృహాలు గురించి గలవెత్తిన వీర మహిళ మిరియాల శిరీషదేవి అని ఇప్పటివరకు ప్రభుత్వాలు మారాయి,నాయకులు మారరు కానీ గిరిజనేత్రులు గృహాలు గురించి శాసనసభలో ఎవరు మాట్లాడలేదని కానీ మా వీర మహిళ మాట్లాడడం వలన గిరిజనేత్రులు అందరు కలిసి ఎమ్మెల్యేకి పాలాభిషేకం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మరిచర్ల శ్రీనివాస్, జెట్టి మధు, పెద్దిరెడ్ల. సత్తిబాబు, దూసరపాము ఎంపీటీసీ నల్ల సత్తిబాబు,గుర్రాల అప్పన్న, అద్దేపల్లి చిన్నారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో మంజూరైన పేద గిరిజనుల గృహాలు



**రాజవొమ్మంగి, వజ్ర భారతి, మార్చ్ 11. (కేవిడి ప్రభాస్):** ఏజెన్సీలో మంజూరైన పేద గిరిజనుల గృహాలు త్వరితగతిన పూర్తిచేసే విధంగా తగు చర్యలు చేపట్టడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం రాత్రి స్థానిక ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ రిఫరెన్స్ ఇస్ట మరియు 2వ రీడ్‌లో, మేనేజింగ్ డైరెక్టర్, ఏపీఎస్హెచ్ సి యాల్ ప్రధానమంత్రి ఆవాస్ యోజన (యూ) బి ఎల్ ఎస్ సి 1.0 కింద ఇళ్ళు మంజూరు చేయబడిన పేద గిరిజన లబ్ధిదారులకు యూనిట్ ఖర్చుకు అదనంగా అదనపు ఆర్థిక సహాయం అందించే ప్రతిపాదనను సమర్పించింది,పియంఎవై (గ్రామీణ) 1.0 పియం జన్మన్ పథకం ద్వారా యస్టిలకు రూ.75,000/-, పీవిటీజి లకు లక్ష రూపాయలు నిర్మాణంలో ఉన్న ఇళ్లను పూర్తి చేయడానికి. దీని వలన పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు ఇళ్లను పూర్తి చేయడానికి వీలు కలుగుతుంది.ప్రభుత్వం ఎస్టీ, లబ్దిదారులందరికీ పక్కా ఇళ్ళు నిర్మించాలని నిర్ణయం తీసుకుంది. ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు స్వర్ణలో భాగంగా 2029 నాటికి "అందరికీ ఇళ్ళు" లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడుతుంది. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ విజన్ 2047.ఈ విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత, ప్రభుత్వం ఇందుమూలంగా యస్టి , పియమ్ ఏవై కింద ఇళ్ళు మంజూరు చేయబడిన లబ్దిదారులకు యూనిట్ ఖర్చుకు అదనంగా అదనపు ఆర్థిక సహాయం అందించడానికి అనుమతినిస్తోంది.పి ఎం ఏ వై (గ్రామీణ) పీఎం జన్మన్ పథకం గిరిజనులకు రూ.75,000/- మరియు పీవీపీజీలకు లకు 1,00,000/- నిర్మాణంలో ఉన్న ఇళ్లను పూర్తి చేయడానికి అనుమతినిచ్చింది.మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ వారిఉత్తర్వుల తదనుగుణంగా తదుపరి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## మండలంలో 42 గ్రామాల్లో విజయవాహిని ఛారిటబుల్ ఫౌండేషన్ టాటా ట్రస్టు

**రాజవొమ్మంగి, వజ్ర భారతి, మార్చ్ 11. (కేవిడి ప్రభాస్):** రాజవొమ్మంగి మండలంలో 42 గ్రామాల్లో విజయవాహిని ఛారిటబుల్ ఫౌండేషన్ (టాటా ట్రస్టు) గిరిజన రైతుల అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేపడుతుందని వ్యవసాయ సాంకేతిక నిపుణులు డాక్టర్ అప్పలరాజు కొన్ని తెలిపారు.ఈ ప్రాజెక్ట్ లో భాగంగా లొదొడ్డి గ్రామంలో విజయవాహిని ఛారిటబుల్ ఫౌండేషన్ అండ్ ఉద్యాన పరిశోధనా స్థానం, అంబాజీ పేట అండ్ రైతు సాధికార సంస్థ వారు కలిసి సంయుక్తంగా " వ్యవసాయ రంగంలో జీవన ఎరువులు (బయో ఇనాక్యులేంట్స్)" అనే అంశంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.డాక్టర్. అప్పలరాజు కొన్ని, డాక్టర్. నీరజ, పద్మజ శిక్షణా కార్యక్రమానికి హాజరు అయి రైతులకు వ్యవసాయ రంగంలో ట్రైకోడెర్మా అండ్ సూడోమోనాస్ వల్ల ఉపయోగాలు, ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యత ఉపయోగాలు వివరించడం జరిగింది. అనంతరం రైతులకు గిరిజన ఉప ప్రణాళిక కింద బయో ఇనాక్యులెంట్ లు ఉచితంగా అందజేయటం జరిగింది.






## గణేశుల వారి వివాహ వేడుకలో ముదునూరి..

శంఖవరం/వజ్ర భారత ప్రతినిధి (కాకినాడ జిల్లా ఇంచార్జ్ అపురూప్) మార్చ్ 11: కాకినాడ జిల్లా శంఖవరం మండలం వేళంగి గ్రామంలో గణేశుల పెద్దబ్బాయి కుమార్తె వివాహ వేడుకల్లో ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నేత,ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి వేళంగి గ్రామ సర్పంచ్ ,వేళంగి వైకాపా శ్రేణులు,జువ్వల దొరబాబు,కోలా తాతబాబు,దాడి పుత్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రిని కలసిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసులు

### శ్రీ సత్యసాయి జిల్లాలో కూటమి ప్రభుత్వం ద్వారా మరెన్నో కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆశభావం వ్యక్తం



**పుట్టపర్తి,వజ్ర భారతి మార్చి 11:** శ్రీ సత్యసాయి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీమత్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా, కూటమి ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడానికి విచ్చేసిన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుని శ్రీ సత్యసాయి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యాశాఖలో జరుగుతున్న విప్లవాత్మక అభివృద్ధి కార్యక్రమాలను అభినందిస్తూ, విద్యా రంగం ద్వారా రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేయాలనే లక్ష్యంతో, వారు కృషి చేయడం అభినందనీయమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ద్వారా, శ్రీ సత్యసాయి జిల్లాలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని,ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అమడగూరు బీజేపీ మండలం అధ్యక్షులు వేమనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## మంచి పౌష్టిక ఆహారంతోనే తల్లి బిడ్డ క్షేమం..

### ప్రధాన వైద్యాధికారి సందీప్...

### గర్భిణీ స్త్రీలకు భోజనాలు ఏర్పాటు చేసిన కోన సత్తిబాబు దంపతులు...

**శంఖవరం/వజ్రభారతి ప్రతినిధి (కాకినాడ జిల్లా ఇన్చార్జ్ అపురూప్) మార్చ్ 11...:** మంచి పౌష్టిక ఆహారంతోనే తల్లి బిడ్డ క్షేమమని పెద్ద మల్లాపురం ప్రభుత్వాసుపత్రి ప్రధాన వైద్య అధికారి డాక్టర్ సందీప్ అన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం పెద్ద మల్లాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ లో భాగంగా ప్రతి నెల గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది.ఈ సందర్భంగా మంగళవారం ప్రధాన వైద్యాధికారి సందీప్ గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించి మెరుగైన ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. పరీక్షల నిమిత్తం తరలివచ్చిన గర్భిణీ స్త్రీలకు గొంది కొత్తపల్లి గ్రామానికి చెందిన జనసేన నాయకులు కోన సత్తిబాబు, వెంకటలక్ష్మి భోజనాలు ఏర్పాటు చేశారు.గర్భిణీ స్త్రీలకు భోజన సదుపాయం కలిగించిన జనసేన నాయకులు కోన సత్తిబాబు వెంకటలక్ష్మి దంపతులకు వైద్యాధికారి సందీప్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద మల్లాపురం జనసేన నాయకులు మాడెం లక్ష్మణరావు జర్త సరస్వతి, ఎంఎల్ హెచ్పీలు ఆశ వర్కర్లు భారీ సంఖ్యలో గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## తమ్మయ్యబాబు వల్ల నా మనోభావాలు దెబ్బతినలేదన్న ప్రత్తిపాడు సిహెచ్సి డాక్టర్ శ్వేత

**ప్రత్తిపాడు/ఏలేశ్వరం, వజ్ర భారతి, ప్రతినిధి,( ప్రత్తిపాడు నియోజవర్గం ఇంచార్జ్ ఎం. రాజశేఖర్) మార్చి, 11:**-కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఇటీవల జరిగిన సంఘటనపై జనసేన పార్టీ ఇంచార్జ్ పదవి నుంచి సస్పెండ్ చేస్తూ జనసేన పార్టీ నిర్ణయం తీసుకుంది.ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక రోగికి వైద్యం నిమిత్తం వరుపుల తమ్మయ్యబాబు డాక్టర్లతో దురుసుగా ప్రవర్తించాడనే కారణంగా పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుందని తెలుసుకున్న డాక్టర్ శ్వేత లింగంపర్తి వరుపుల తమ్మయ్యబాబును వారి నివాసం వద్ద కుటుంబ సభ్యులతో కలిశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆరోజు ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన ఘటనలో తమ్మయ్య బాబు వలన నాకు ఎటువంటి ఇబ్బంది కలగలేదని,నా మనోభావాలు దెబ్బతినలేదని డాక్టర్ శ్వేత, వారి కుటుంబ సభ్యులు మీడియా ముఖంగా తెలిపారు.







## గర్భిణీ స్త్రీలకు ప్రతినెల పరీక్షలు తప్పనిసరి..

### వైద్యులు రవిశంకర్..

### గర్భిణీ స్త్రీలకు భోజనాలు ఏర్పాటు చేసిన శంఖవరం ఏఎన్ఎం బృందం..

**శంఖవరం/వజ్రభారతి ప్రతినిధి (కాకినాడ జిల్లా ఇన్చార్జ్ అపురూప్) మార్చ్ 11:** గర్భిణీ స్త్రీలకు ప్రతినెల పరీక్షలు తప్పనిసరి అని దాని ద్వారానే ఆరోగ్య వివరాలు తెలుసుకోవచ్చని శంఖవరం ప్రభుత్వాసుపత్రి వైద్యులు రవిశంకర్ అన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం మండల కేంద్రమైన శంఖవరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ లో భాగంగా ప్రతి నెల గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా మంగళవారం ప్రధాన వైద్యాధికారి ఆర్ వి వి సత్యనారాయణ ఆదేశాల మేరకు వైద్యులు ఎస్ఎస్ రాజీవ్ కుమార్ అధ్యక్షతన వైద్యులు రవిశంకర్ 20 మంది గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించి ప్రసవ సమయంలో ప్రమాదాన్ని గుర్తించి ఏడుగురిని మెరుగైన ఆరోగ్యం కొరకు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. అనంతరం మెరుగైన ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. పరీక్షల నిమిత్తం తరలివచ్చిన గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ ఆసుపత్రి శంఖవరం ఏఎన్ఎం లు గ్లోరీ, బ్లాండిన, ఎమ్. లక్ష్మి కుమారి సుగుణ, సుష్మ ,వెంకటలక్ష్మి దేవమని, లక్ష్మీ భోజనాలు ఏర్పాటు చేశారు. గర్భిణీ స్త్రీలకు భోజన సదుపాయం కలిగించిన శంఖవరం ఏఎన్ఎం బృందానికి వైద్యాధికారి ఎస్ఎస్ రాజీవ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్పీలు, సిహెచ్ఓ మేరి హెచ్ వి వెంకటలక్ష్మి ఫార్మసిస్ట్ చంద్రశేఖర్, ల్యాబ్ టెక్నీషియన్ రాజశేఖర్, ఎఫ్ ఎన్ ఓ నీలిమ, ఆశ వర్కర్లు భారీ సంఖ్యలో గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## పత్రికలకు ప్రకటనల్లో నిధుల దుర్వినియోగం

### అక్రమ చెల్లింపులపై విచారణకు మంత్రి పార్థసారథి హామీ

**అమరావతి:** గత ఐదేళ్లలో ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని తెదేపా ఎమ్మెల్సీ అశోక్‌బాబు ఆరోపించారు. సాక్షి పత్రికకు రూ.400 కోట్లు ప్రకటనల రూపంలో అప్పనంగా చెల్లించారని చెప్పారు. వార్తా పత్రికల్లో ప్రభుత్వ ప్రకటనలపై ఏపీ శాసన మండలిలో ఛైర్మన్ మోషేనురాజు ప్రశ్నోత్తరాలు చేపట్టారు. తెదేపా ఎమ్మెల్సీ అశోక్‌బాబు మాట్లాడుతూ దీనిపై విచారణకు సభాసంఘం వేయాలని మండలి ఛైర్మన్‌ను ఆయన కోరారు. అనంతరం మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ఆ పత్రిక కొనుగోలు కోసం గత ప్రభుత్వం వాలంటీర్లకు రూ.200 చొప్పున చెల్లించిందని చెప్పారు. అక్రమంగా జరిగిన ఈ చెల్లింపులపై విచారణ చేపడతామని.. సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని మంత్రి స్పష్టం చేశారు. మరోవైపు వరద బాధితులకు ఆర్థిక సాయంపై మండలిలో చర్చ జరిగింది. ప్రభుత్వానికి వైకాపా అధ్యక్షుడు జగన్ రూ.కోటి విరాళం ఇచ్చారని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ పేర్కొనగా.. మంత్రి పార్థసారథి స్పందించారు. జగన్ ప్రభుత్వానికి విరాళం ఇవ్వలేదని తెలిపారు. దీనిపై విచారణకు కమిటీ వేసేందుకు సిద్ధమని హోంమంత్రి అనిత ప్రకటించారు.

## డంకీ మార్గంలో వెళుతూ మృత్యువాత

### గుజరాత్‌కు చెందిన వ్యక్తి మృతి

**అహ్మదాబాద్:** అక్రమంగా అమెరికాకు దొడ్డిమార్గంలో వెళ్తున్న భారతీయులను ఆ దేశం వెనక్కి పంపిస్తున్నప్పటికీ కొందరు దీనినే ఎంచుకుని ప్రమాదాల బారిన పడుతున్నారు. భారతీయులు అక్రమంగా ఇతర దేశాలకు వెళ్లడం మానుకోవాలని కేంద్ర ప్రభుత్వం సూచిస్తున్నప్పటికీ కొందరు ప్రమాదకరమైన డంకీ మార్గాల్లో అగ్రదేశానికి వెళ్లడానికి ప్రయత్నిస్తున్నారు. ఈనేపథ్యంలోనే తాజాగా గుజరాత్‌కు చెందిన ఓ వ్యక్తి కుటుంబంతో సహా డంకీ రూట్ లో అమెరికాకు వెళ్తూ మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయిన ఘటన వెలుగు చూసింది. మృతుడిని గుజరాత్‌లోని సబర్‌కాంతా జిల్లాలోని మోయద్ గ్రామానికి చెందిన దిలీప్ పటేల్‌గా గుర్తించారు. దిలీప్ పటేల్ అమెరికాలో స్థిరపడాలనే ఆలోచనతో ఇటీవల ఓ ఏజెంట్‌ను సంప్రదించారు. తన భార్య, చిన్నారితో సహా ముగ్గురిని అమెరికా పంపడానికి రూ.కోటి చెల్లించాలని వారు కోరడంతో తమ భూమిని విక్రయించి.. వచ్చిన రూ.కోటి చెల్లించినట్లు స్థానికులు పేర్కొన్నారు. రెండు నెలల క్రితం అతడు కుటుంబంతో సహా టూరిస్ట్ వీసాపై దుబాయ్ వెళ్లి, అక్కడి నుంచి నికరాగ్వాకు వెళ్లాడు. అక్కడినుంచి డంకీ మార్గంలో ప్రయాణిస్తున్న సమయంలో మధుమేహ వ్యాధిగ్రస్తుడైన దిలీప్ అనారోగ్యానికి గురయ్యారు. ఆ సమయంలో అతడికి మందులు లభించకపోవడంతో అనారోగ్యం తీవ్రమై కోమాలోకి జారుకొని మృతి చెందాడని అధికారులు పేర్కొన్నారు. కాగా మృతుడి భార్యాబిడ్డలు అక్కడే చిక్కుకుపోయినట్లు తెలిపారు. ఈ సంఘటనపై తమకు ఎటువంటి సమాచారం అందలేదని స్థానిక పోలీసులు వెల్లడించారు. మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి విదేశాంగ శాఖ సహాయం తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అక్రమ వలసదారులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటినుంచి కఠినంగా ఉంటున్నారు. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టడంతో వారి (ఫ్గ్గ÷్గ÷ణజీ ఓతిణసజీనిబిబ) గుర్తింపు, తరలింపు పక్రియను వేగవంతం చేశారు. ఈక్రమంలోనే ఇటీవల 104 మంది భారతీయులను సైనిక విమానంలో వెనక్కి పంపించిన సంగతి తెలిసిందే.

# విలేకరిపై అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తిని అదుపులో తీసుకోవాలని డిమాండు..

### అన్నవరం పి.ఎస్ లో కేసు నమోదు

### తహశీల్దార్ కు వినతి పత్రం అందించిన శంఖవరం పాత్రికేయులు

### ది. ప్రెస్ క్లబ్ యూనియన్ డిమాండ్...



శంఖవరం/వజ్రభారతి ప్రతినిధి (కాకినాడ జిల్లా ఇంచార్జ్ అపురూప్) మార్చ్ 11: ఈ నెల 5వ తేదిన అన్నవరం, మండపం గ్రామాల సరిహద్దులో అక్రమ రవాణా చేస్తున్న విషయం తెలుసుకున్న ఒక పత్రిక, ఛానల్ విలేకరి వెళ్ళగా ,ఆ విలేకరి పై అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని ది. శంకవరం ప్రెస్ క్లబ్ డిమాండ్ చేసింది. మండల కేంద్రమైన శంఖవరం లో స్దానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.బాధిత విలేకరికి మద్దతుగా మంగళవారం ది శంఖవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కేలంగి హరినాథ్ ఆధ్వర్యంలో శంఖవరం మండలం పాత్రికేయులు బాధిత విలేకరి శ్రీనివాస్ తో కలిసి మట్టి మాఫియాకు చెందిన బండారు సురేష్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ శంఖవరం తహశీల్దార్ తాతారావుకు వినతిపత్రం అందజేశారు. అన్నవరంలో మట్టి, గ్రావెల్ మాఫియా చెలరేగి పోతుందనడంలో ఇటీవల చోటుచేసుకున్న ఘటనలే నిదర్శనంగా చెప్పుకోవచ్చుని ది శంఖవరం ప్రెస్ క్లబ్ సలహాదారుడు బోట్ల లోవరాజు అన్నారు. ఎందుకంటే గడిచిన నెలలో మట్టి మాఫియా అన్నవరంలో ముస్లింలకు చెందిన స్మశాన భూమిలో మట్టి తవ్వేయడంతో పలు కళేబరాలు సైతం మట్టితోపాటు బయటపడడంతో తీవ్ర వివాదం చోటుచేసుకుంది. దీనితో ముస్లిం సంఘాలు తీవ్ర ఆందోళన, నిరసన చేపట్టారని ఆయన వివరించారు. ఇది మరువక ముందే టిడిపికు చెందిన బండారు సురేష్ అనే వ్యక్తి అన్నవరంలో ఇష్టారాజ్యంగా ప్రభుత్వ భూముల్లోనూ, పుష్కర, పోలవరం కాల్వల మట్టిని రాత్రి వేళ్ళలో తరలిస్తుండడంతో అన్నవరంకు చెందిన విలేకరి మామిడి శ్రీనివాస్ తన ఛానల్ లో ప్రసారం చేసేందుకు మట్టి దోపిడిని చిత్రీకరిస్తుండగా బండారు సురేష్ నోటి దురుసుగా మాట్లాడుతూ, చిత్రీకరించేందుకు వీలులేనివిధంగా ప్రైవేటు పార్టులను చూపిస్తూ సదరు విలేకరి శ్రీనివాస్ ను బెదిరింపులకు గురిచేయడం బాధాకరమని ఆయన అన్నారు. సహజ వనరులన్నీ దోపిడి మయంగా మారిపోయి, అడ్డు వచ్చిన వారందరినీ భయభ్రాంతులకు గురిచేయడమే పనిగా గ్రావెల్ మాఫియా పెట్టుకున్నారని ది శంఖవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కే హరినాథ్ అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే ప్రజలు ఎన్నో ఆశలతో సంక్షేమ పాలన అందిస్తారనే ఆకాంక్షతో ఎదురుచూస్తుండగా, కూటమి నేతలకు వైసిపి రక్తం ఎక్కిందో లేక వారి గాలి వీరికి సోకిందో ఏమోగాని, యధా రాజా... తదా ప్రజా... అన్న రీతిలోనే వీరి పాలన, దోపిడి అంతా యధా తధంగానే ఉందనడంలో ఎటువంటి సందేహం లేదుని అధ్యక్షులు హరినాథ్ విమర్శించారు.ఎందుకంటే ఎవ్వరైనా ప్రశ్నిస్తే... వారి హయాంలో మీరు ఏమి చేసారు, ఇప్పుడు మేము చేస్తేనే తప్పా అనే రీతిలో కూటమి నేతలు తిరిగి ప్రశ్నించే స్థాయికి వచ్చారని,దీనికి ఉదాహరణే అన్నవరం విలేకరుపై జరిగిన సంఘటన నిదర్శనం అని ఆయన అన్నారు. బాధిత విలేకరి శ్రీనివాస్ అవమానకర, అమానవీయ ఘటన పై అన్నవరం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా, సెక్షన్ 126/2, 115/2, 351/2 లతో కేసు నమోదు చేసారు. అలాగే ఘటన ప్రాంతంలోని ఒక జెసిబి, ఒక టిప్పర్ ను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. కార్యక్రమంలో పాత్రికేయులు యు వెంకటరమణ, రేలంగి దొరబాబు, బైరా రామారావు, నక్కా శ్రీనివాసరావు, పర్వత రామకృష్ణ, దూది సూర్య, సకిరెడ్డి గోవిందు, దాసరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇళ్ళు ఏర్పాటు దిశగా ప్రభుత్వం చర్యలను వేగవంతం



భీమవరం , వజ్రభారతి,మార్చి 11, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి : పేదలందరికీ ఇళ్ళు ఏర్పాటు దిశగా ప్రభుత్వం చర్యలను వేగవంతం చేసిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.దీనిలో భాగంగా అసంపూర్తి ఇళ్ల నిర్మాణాల పూర్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పీఎంఏవై గ్రామీణ్, అర్బన్ లో ఇల్లు మంజూరై ఇంకనూ వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు యూనిట్ విలువకు అదనంగా ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. దీనికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను కూడా విడుదల చేయడం జరిగిందన్నారు. జిల్లాలో సుమారు 18,340 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీల గృహాలు వివిధ దశలలో నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. బి.సి. లు 12,362, ఎస్సీలు 5,593, ఎస్టీలు 385 లబ్ధిదారులు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వీటికి అదనంగా రూ.92.66 కోట్లు ఖర్చు చేయాల్సి ఉందన్నారు. గృహనిర్మాణం పూర్తికి యూనిట్ విలువ రూ.1.80 లక్షలకు అదనంగా ఎస్సీలు, బీసీలు అందరికీ రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తుందని తెలిపారు. అయితే వీటి నిర్మాణాలను ఏప్రిల్ 2025 లోగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణం పూర్తి చేసుకొనే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తారన్నారు. అలాగే గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. గృహ నిర్మాణ శాఖ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు ఎమెనిటిస్, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్దిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవడంలో నిధుల మంజూరు కొరకు మధ్యవర్తులు, ఇతరుల మోసపూరిత మాటలు నమ్మరాదని, ఏమైన సమస్యలు ఉన్న యెడల సంబంధిత మండల గృహ నిర్మాణ కార్యాలయం, ఎంపిడివో, మున్సిపల్ కమీషనర్లను సంప్రదించాలన్నారు. కావున లబ్దిదారులు అందరు ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక లబ్ది సదవకాశాన్ని వినియోగించుకొని తమ సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## వైసిపి హయాంలో భారీగా భూ కుంభకోణాలు

### భూహక్కుల పునరుద్ధరణకు కేంద్రం చొరవ తీసుకోవాలి

### లోక్‌సభలో ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో భారీగా భూ కుంభకోణం చోటు చేసుకుందని టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు విమర్శించారు. ఈ వ్యవహారంలో జోక్యం చేసుకుని నిజమైన యజమానులకు భూ హక్కులు పునరుద్ధరించేందుకు సహకరించాలని కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు విజ్ఞప్తి చేశారు. మంగళవారం లోక్‌సభలో జీరో అవర్‌లో గత జగన్ ప్రభుత్వంలో రాష్ట్రంలో జరిగిన భూ కుంభకోణాలపై ఆయన గళం విప్పి.. వాటిని ఎండగట్టారు. 40 వేల ఎకరాల అసైన్డ్ భూములను అక్రమంగా ఫ్రీహోల్డ్‌గా మార్చారని ఆరోపించారు. దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు రూ.14,831 కోట్ల నష్టం వాటిల్లిందని ఆయన పేర్కొన్నారు. అలాగే గత వైసీపీ పాలనలో.. కేంద్ర నిధుల దుర్వినియోగం పై నిష్పక్షపాతంగా విచారణ జరపాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని ఆయన కోరారు. ఏపీ ప్రభుత్వం సవరించిన కొత్త ల్యాండ్ రీ సర్వే, టైట్లింగ్ యాక్ట్‌కు అనుమతి తెలపాలని కేంద్రానికి ఆయన కీలక సూచిన చేశారు. ఇక సరిహద్దు రాళ్లకు వైఎస్ జగన్ బొమ్మ వేయడం ద్వారా రూ.700 కోట్ల ప్రజా ధనాన్ని వృథా చేశారని మండిపడ్డారు. అలాగే అక్రమంగా కేటాయించిన నిషేధిత భూములతో ఇళ్ల స్థలాల పట్టాల పథకం కింద రూ.3 వేల కోట్లు దుర్వినియోగం అయ్యాయని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు సోదాహరణగా వివరించారు. మరోవైపు నకిలీ పత్రాలతో విశాఖ,తిరుపతి,చిత్తూరులో రూ.4,939కోట్ల విలువైన పట్టణ భూములను కబ్జా చేశారని విమర్శించారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2022లో మార్పులు చేయడం ద్వారా తన అధికారాన్ని అడ్డం పెట్టుకొని తన విధేయులకు వైసీపీ భూములు కట్టబెట్టిందని టిడిపి ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు ఆగ్రహం వ్యక్తం చేశారు.



## ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ నా వంతు సహకారం ఉంటుంది

### సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

**జీవన జ్యోతిర్లింగం ఆలయానికి రూ:1,50,003/- విరాళం**

సంగారెడ్డి జిల్లా వజ్రభారతి న్యూస్ మార్చి 11, తెలంగాణ రాష్ట్ర బ్యూరో: డా.ఏర్పుల శ్రీనివాస్: సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న జీవన జ్యోతిర్లింగ ఆలయానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి రూ.1,50,003 విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా భక్తుల మనశాంతికి దోహదపడతాయని అన్నారు. ఇలాంటి పవిత్రమైన ఆలయ నిర్మాణానికి సహాయం చేయడం నా అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడు తనవంతు సహకారం ఉంటుందని అన్నారు. శివుని కృపతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బురెడ్డి గారి బోజిరెడ్డి, వంగేటి రాజిరెడ్డి,మహేందర్ గౌడ్ బు రెడ్డి గారి రాజేందర్ రెడ్డి రెడ్డి, వంగేటి ప్రతాప్ రెడ్డి, గొర్ల శ్రీనివాస్ యాదవ్,బుక్క శ్రీకాంత్, మంద రమేష్, రాజు గౌడ్, నీలం రాము, ఫణి భూషణ్ ప్రభాకర్ లయ కమిటీ సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జిన్నారం ప్రభుత్వ పాఠశాలలకు న్యూ ల్యాండ్ పరిశ్రమ సహకారం

### ప్రభుత్వ స్కూల్స్ కి ప్రభుత్వ కార్యాలయాలకు న్యూ ల్యాండ్ పరిశ్రమ సహకారం మరువలేనిది

### దమ్మగొని రవీందర్ గౌడ్ తాజా మాజీ ఎంపీపీ అధ్యక్షులు జిన్నారం మండలం



**సంగారెడ్డి జిల్లా వజ్రభారతి న్యూస్ మార్చి 11, తెలంగాణ రాష్ట్ర బ్యూరో డా. ఏర్పుల శ్రీనివాస్:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో న్యూ ల్యాండ్ పరిశ్రమ సహకారంతో 55 లక్షల రూపాయలతో నూతనంగా నాలుగు క్లాస్ రూమ్స్ భవననికి జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ తో కలిసి పరిశ్రమ ప్రతినిధులతో శంకుస్థాపన చేయడం జరిగింది. పరిశ్రమ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ భవనం నాలుగు నెలల్లో పూర్తిచేసి ఈ సమస్యను పరిష్కార దిశగా వచ్చే అకాడమీకి అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వ హాస్పిటల్ లకు న్యూ ల్యాండ్ పరిశ్రమ సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని కొనియాడారు. జిన్నారం ప్రభుత్వ పాఠశాలకి విద్యార్థిని విద్యార్థులకు గ్రామానికి దూరంలో ఉండడం వలన న్యూ ల్యాండ్ పరిశ్రమ సహకారంతో బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి ప్రభుత్వ పాఠశాలలకు గ్రామ గ్రామాన అభివృద్ధి పనులు చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మృదుల, ఉపాధ్యాయులు, న్యూ ల్యాండ్ పరిశ్రమ ప్రతినిధులు శారద. రవికుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరబోయిన నరేష్ ఎనగండ్ల నరేందర్ కోటేష్ గౌడ్ వెంకటేష్ పల్నాటి భాస్కర్ మేదరి శంకరయ్య పాల్గొన్నారు

## భూ సమస్యలపై - శాంతి భద్రతలపై ప్రత్యేక ప్రజావాణి

**బెల్లంపల్లి, వజ్రభారతి మార్చి 11( జలంధర్ జిల్లా స్టాపర్):** భూసమస్యలపై శాంతిభద్రతలపై ప్రత్యేక ప్రజావాణిని రెండవ సోమవారం నాలుగో సోమవారం తాండూర్ తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని అధికారులు తెలిపారు అందులో భాగంగా సోమవారం తాండూర్ మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి పి శ్రీనివాస్ మాదారం ఎస్సై సౌజన్య రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎజాజోద్దీన్ లు విద్యార్థులు స్వీకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ సమస్యలు కానీ శాంతిభద్రతల సమస్యలు ఏమున్నా తమ దృష్టికి తీసుకొని వస్తే వాటి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరిస్తామని తెలియజేశారు.



# పఠాన్ చెరువు లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుక

## ముఖ్య అతిథిగా హాజరైన నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిటి సునీతా లక్ష్మారెడ్డి



**సంగారెడ్డి జిల్లా వజ్రభారతి న్యూస్ మార్చి11, తెలంగాణ రాష్ట్ర బ్యూరో: డా. ఏర్పుల శ్రీనివాస్:** సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలోమంగళవారం నాడు డివిజన్ పరిధిలోని జి హెచ్ ఎం సి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నందు ప్రత్యేక అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునితాలక్ష్మారెడ్డి , మాజీ ప్రొటెం ఛైర్మెన్ వీ.గీతా భూపాల్ రెడ్డి ,మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి , భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి పాల్గొన్నారు. విద్యానికేతన్ పాఠశాల ప్రిన్సిపల్ తేజ ఆధ్వర్యంలో అలాగే యురోకిడ్స్ పాఠశాల ప్రిన్సిపల్ మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాల ద్వారా మహిళా సాధికారత, ఈ సమాజంలో స్త్రీ యొక్క ప్రాముఖ్యతను కళ్లకు కట్టినట్లుగా చూపించారు,అనంతరం వివిధ ప్రముఖ రంగాలలో తమ అద్భుత సేవలను అందిస్తున్న పలువురు మహిళలకు ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ప్రత్యేకంగా సన్మానించి గౌరవించడం జరిగింది.ఈ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి ,మాట్లాడుతూ బీ.ఆర్.ఎస్ పార్టీ హయంలో కేసీఆర్ పేదింటి ఆడపిల్లల వివాహాలకు కళ్యాణ లక్ష్మి పథకం పేరుతో లక్ష రూపాయలు అందజేశారని, గర్భవతిగా ఉన్న చెల్లెమ్మలకు పౌష్టికాహార లోపం రాకుండా న్యూట్రిషన్ కిట్లు అలాగే ప్రసవం అనంతరం పసిబిడ్డలకు కానుకగా కేసీఆర్ కిట్లు అందజేసి మహిళలకు పెద్దపీట వేశారని తెలియజేశారు. అదే బాటలో మన బి.ఆర్.ఎస్ నాయకులు పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కూడా తన డివిజన్ పరిధిలోని మహిళలకు అన్ని రకాలుగా అండగా ఉంటూ ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు. కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ మహిళ సాధికారతను ప్రోత్సహిస్తూ, వారి స్వశక్తిని పెంపొందించేలా మహిళలను ప్రత్యేకంగా ఆదరించాల్సిన అవసరం ఎంతో ఉందని మన మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్, కే.టీ.ఆర్, ప్రజల మనిషి హరీష్ రావు గార్ల ద్వారా ప్రోత్సాహం పొంది తన డివిజన్ పరిధిలోని మహిళలకు అన్ని రకాలుగా మద్దతునిస్తూ,అండగా నిలవడం జరుగుతుందని తెలిపారు.పేద మహిళల స్వయం ఉపాధి కొరకు ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఉచిత కుట్టు మిషన్ పంపిణీ కార్యక్రమం మంచి సత్ఫలితాలను ఇచ్చిందని సునితా రెడ్డి అన్నారు.ఉచిత స్కూటీల పంపిణీ ద్వారా మహిళలు ఇతరుల మీద ఆధారపడకుండా తమ పనులు తాము చక్కబెట్టుకుంటున్నారని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. అప్పుడూ,ఇప్పుడు,ఎప్పటికీ ప్రజల క్షేమం కోరుకునేది, మహిళా పక్షపాతం ప్రభుత్వం కేవలం బి.ఆర్.ఎస్ పార్టీ మాత్రమేనని ఈ విషయాన్ని ప్రజలందరూ దృష్టిలో పెట్టుకోవాలని ఎమ్మెల్యే సునితారెడ్డి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో శంకర్ యాదవ్ ,పలువురు నాయకులు,బి.ఆర్.ఎస్ కార్యకర్తలు, డివిజన్ పరిధిలోని ప్రజలు పాల్గొనడం జరిగింది.



## వేములవాడ నృత్య కళానికేతన్ ప్రతిజ్ఞ దివాసును విజయవంతం చేసిన కళాకారులకు కృతజ్ఞతలు

రాజన్న సిరిసిల్ల జిల్లా వజ్రభారతి న్యూస్ మార్చి 11, జిల్లా బ్యూరో: డా.కళా అశోక్ నక్క: తెలంగాణ దక్షిణ కాశి వేములవాడ లో మంగళవారం రోజున జరిగిన వేములవాడ నృత్య కళానికేతన్ ఉద్యమ కళాకారుల రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యాలయం వేములవాడ నందు తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తేదీ:09- 03-2025 ఆదివారం రోజున ప్రతిజ్ఞ దివాసును హైదరాబాదులోని ట్యాంక్ బండి పై ఉన్న బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమ కళాకారులను ఉద్యమ కారులను టి.యు.ఎఫ్. నాయకులు నాయకురాలు అలాగే రాష్ట్ర అధ్యక్షులు డా. చీమ శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి, టి.యు.ఎఫ్. టివి ఛానల్ రాష్ట్ర అధ్యక్షులు వెంగళ భాస్కర్ అలాగే మహిళా విభాగ రాష్ట్ర కమిటీ ఫోరం రాష్ట్ర కమిటీ మాట్లాడుతూ రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి ఉద్యమకారులు ఉద్యమ కళాకారులు మహిళా కళాకారులు నాయకులు నాయకురాలు పాల్గొని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. తెలంగాణ ఉద్యమకారులు ఉద్యమ కళాకారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో మేనిఫెస్టోలో పొందు పరుస్తూ ఇచ్చిన హామీలు అమలుపై ఈ నెలలో జరిగే అసెంబ్లీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని ముఖ్య మంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డిని కోరుతూ ఉద్యమకారుల ఉద్యమ కళాకారుల గుర్తింపు కోసం కమిటీ వేసి ఉద్యమకారులు ఉద్యమ కళాకారులను అధికారికంగా గుర్తిస్తూ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఉద్యమ కళాకారుల సంక్షేమం కోసం ప్రత్యక నిధి కేటాయించాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని మరియు నెలకు 25 వేల గౌరవ వేతనం అలాగే అర్హులైన ఉద్యమ కళాకారులకు తెలంగాణ సాంస్కృతిక సారథిలో 1000 మంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కళాకారుల కుటుంబాలను ఆదుకోవాలని కోరుచున్నాము మార్చి 11-3-2025 నుండి ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ మంత్రులకి మేము రాండం సమర్పిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా సంఘం నాయకులు సమర్పించాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు జిల్లా అధ్యక్షులు వారాల దేవయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ కళాకారులు వెంబడి సంతోష్ కుమార్ వెదిరే రవి కనపర్తి హన్మాండ్లు చిలుముల రమేష్ చారి గుమ్మడి రాజేశం గౌడ్ అన్నారపు హరీష్ బుర్రి శంకరయ్య తో పాటు వివిధ మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.




## కంటి అద్దాలు అవసరమైన విద్యార్థులకు పంపిణీకి చర్యలు:జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల జిల్లా, వజ్రభారతి మార్చి 11 ( జలంధర్ జిల్లా స్టాపర్):** ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులలో కంటి అద్దాలు అవసరమైన వారికి పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో గల కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో 20 మంది విద్యార్థులకు జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా.. హరీష్ రాజ్, వైద్య అధికారులతో కలిసి కంటి అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 568 పాఠశాలలు ఉండగా ఇందులో 164 రెసిడెన్షియల్ పాఠశాలలలో 8 ఆర్.బి.ఎస్.కె. బృందాల ద్వారా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి 1 వేయి 274 మంది విద్యార్థులకు కంటి సమస్యలు ఉన్నట్లుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. వీరందరికీ కంటి వైద్య నిపుణులు డా.. యశ్వంత్ రావు, డా.. చంద్రబాన్, డా.. శిల్ప శ్రీ, ఆప్తాల్మిక్ అధికారులు శంకర్, భాస్కరెడ్డిల ద్వారా ఫిబ్రవరి నెలలో ప్రభుత్వాసుపత్రిలో తిరిగి పరీక్షలు నిర్వహించి అద్దాల కోసం వివరాలు పంపించడం జరిగిందని తెలిపారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని బృందాల ద్వారా గుర్తించి కంటి వైద్య నిపుణుల ద్వారా పరీక్షలు చేసి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని, కంటి అద్దాలను తప్పనిసరిగా వినియోగించాలని తెలిపారు. కంటి సమస్యలు రాకుండా ప్రతి ఒక్కరూ ఆహార అలవాట్లు మార్చుకోవాలని, ఏదైనా కంటి సమస్యలు ఉన్నట్లయితే ఆర్.బి.ఎస్.కె. బృందాల ద్వారా గుర్తించి ప్రభుత్వపరంగా చికిత్సలు పొందాలని తెలిపారు. ప్రతి ఆశ్రమ పాఠశాలలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, వాతావరణ మార్పులతో వచ్చే వ్యాధులు, వేసవికాలంలో వడదెబ్బ నుండి తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలోని 1 వేయి 241 మంది విద్యార్థులకు కంటి అద్దాలు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ ఉప వైద్యాధికారి డాఎ. అనిత, జిల్లా అంధత్వ నివారణ అధికారి డా. యశ్వంతరావు, వైద్యాధికారులు డా. ప్రసాద్, డా. కృపాబాయి, డా.అశోక్, డా. శ్వేత, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న, ఉపాధ్యాయులు, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ కమిషనర్ నీ మర్యాదపూర్వకంగా కలసిన జిల్లా కలెక్టర్

మంచిర్యాల జిల్లా వజ్రభారతి మార్చి 11 ( జలంధర్ జిల్లా స్టాపర్): సాధారణ బదిలీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ కి బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా నీ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పలు విషయాలపై ఇరువురు చర్చించారు.

## జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ ఛత్రపతి సంబాజీ మహారాజ్ 336వ వర్ధంతి వేడుకలు

### ఘనంగా నివాళులర్పించిన సంఘం నాయకులు



నల్గొండ జిల్లా వజ్రభారతి న్యూస్ మార్చి11 జిల్లా బ్యూరో: బి.వి లక్ష్మి: దేవరకొండ పట్టణం లో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ ఛత్రపతి సంబాజీ మహారాజ్ 336వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది, మహనీయులు సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్‌చిత్ర పటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి గటించారు.ఈ సందర్భంగా సామాజిక వేత సంఘం రాష్ట్ర కార్యదర్శి డా.చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ భారతీయ చరిత్రలోనే బహుజన చత్రపతి చక్రవర్తిగా రాజ్యంలో సంక్షేమ పరిపాలన అందించిన గొప్ప కీర్తిని గడించిన మహారాజు అని, మరాఠ సామ్రాజ్యమునకు రాజు అయినటువంటి సమయంలో ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లినారు. సమాజం లో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజలు అయనను ఆదర్శంగా తీసుకోవాలి అని కోరారు.ఈ కార్యక్రమం లో చోళ్ళేటి భాస్కర చారి, వరికుప్పల శ్రీను ఆర్మీ, పున్న వెంకటేష్, తూటుపల్లి శ్రీను, మాకం చంద్రమౌళి, గందూరి లక్ష్మణ్, సురకారం దశరథం గౌడ్, లైబ్రరీ శారదా తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతం పద్మావతి శ్రీనివాస కళ్యాణ మహోత్సవం

### వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

### తరలివచ్చిన అశేష భక్తజనం



(నిర్మల్ జిల్లా ప్రతినిధి వజ్రభారతి మార్చ్ 11): భైంసా పట్టణంలోని లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం పద్మావతి శ్రీనివాసుల కళ్యాణ మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. వేద పండితుల ఆధ్వర్యంలో చేపట్టిన కళ్యాణ ఘట్టం కమనీయంగా కొనసాగింది. ఉదయం వేళ మాడ వీధుల్లో స్వామివారిని, పద్మావతి అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ఊరేగించి, భక్తులు పెళ్ళికొడుకు, పెళ్లికూతురు బంధువులుగా మారి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక కళ్యాణ మండపం ఏర్పాటుచేసి కళ్యాణ ఘట్ట ప్రాముఖ్యతను వేద పండితులు వివరించారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులు, వేదపండితులు చేపట్టిన నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని స్వాగతించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ అనంద్ రావ్ పటేల్, నాయకులు విలాస్ గాదేవార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బి. గంగాధర్ తో పాటు ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు, పలువురు పాల్గొన్నారు.







# మురుగునీటి కాలువ, సిసిరోడ్డు పలు నిర్మాణ పనులకు శంకుస్థాపన

- మంత్రి శ్రీధర్ బాబు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ
- ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పాల్గొన్నారు
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి
- డిప్యూటీ మేయర్ శ్రీలతా రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వజ్రభారతి, మార్చి 11:** ఉప్పల్, రామంతాపూర్ డివిజన్లలో రూ.43.27 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేసారు. మంగళవారం రామంతపూర్ లో మెట్లగల్లీ లో సిసిరోడ్డు నిర్మాణ పనులకు,రజక అంబేద్కర్ సేవా సంఘం నిర్మాణానికి, బాలకృష్ణా నగర్ కెటిఆర్ నగర్ లలో మురుగునీటి పైపు లైన్ లు వేయడానికి మంత్రి శంకుస్థాన చేసారు. అదేవిధంగా ఉప్పల్ లో భగాయత్ ఫేజ్-1 లో వాటర్ సప్లై సిస్టం, అభివృద్ధి మౌళిక సదుపాయాలు, సిసిరోడ్డు నిర్మాణ పనులు, మురుగునీటి కాలువ, సిసిరోడ్డు నిర్మాణా పనులకు శంకుస్థాపన చేసారు.

ఈకార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలతా రెడ్డి, మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## జీడిమెట్ల పారిశ్రామికవాడలో భారీ అగ్ని ప్రమాదం

### సుభాష్ నగర్‌లో ప్లాస్టిక్ ట్రే గోదాంలో చెలరేగిన మంటలు

### మంటలు ఎగిసిపడి దట్టంగా అలుముకున్న పొగలు

### ఫైరింజన్లతో మంటలను ఆర్పివేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

### ఎవరికి ఎలాంటి ప్రమాదం జరిగినట్లు వివరాలు వెల్లడి కాలేదు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వజ్రభారతి న్యూస్ మార్చ్ 11, తెలంగాణ రాష్ట్ర బ్యూరో: డా.పిల్లుట్ల స్వామి:** మేడ్చల్ జిల్లాలోని జీడిమెట్ల పారిశ్రామికవాడలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. సుభాష్‌నగర్‌లో ప్లాస్టిక్ ట్రే గోదాంలో మంటలు చెలరేగాయి. మంటలు ఎగిసిపడటంతో దట్టంగా పొగలు అలుముకున్నాయి. దీంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని ఫైరింజన్లతో మంటలను ఆర్పే ప్రయత్నాలు చేస్తోంది.ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరిగినట్లు వివరాలు వెల్లడి కాలేదు. మంటలు అంటుకున్నాయని గుర్తించిన కార్మికులు వెంటనే బయటకు పరుగెత్తుకుంటూ వచ్చారని పోలీసులు తెలిపారు. స్థానికులు ఈ ప్రమాదంపై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారని వెల్లడించారు. గోదాంలో ఉన్న ప్లాస్టిక్, ఫైబర్ అన్నీ మంటల్లో కాలిపోయాయని తెలిపారు.

## తెలంగాణ యూనివర్సిటీ పేరు మార్చడం సరైంది కాదు

### తే.యూ పిడిఎస్.యూ ఆధ్వర్యంలో ధర్నా.




వజ్రభారతి, నిజామాబాద్, మార్చి 11: తెలంగాణ అనే పదం ఉద్యమానికి ప్రతీక, చిరస్మరణీయమైనటువంటి పేరును మార్చి ఈశ్వరి బాయి యూనివర్సిటీ గా మార్చలని చూడటం సరైంది కాదని పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ముందు తెలంగాణ యునివర్సిటీ పిడిఎస్ యు కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ 1960 నుంచి 2014 వరకు సుదీర్ఘ చరిత్ర కలిగిన తెలంగాణ పేరును మార్చటం అంటే తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతియటమే అన్నారు. ఎంతో మంది త్యాగాలు, త్యాగాల గాయాలు, ఉద్యమ స్ఫూర్తి కలిగిన తెలంగాణ పేరును అలాగే ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎవరు అధికారంలోకి వస్తే వాళ్ల తల్లిదండ్రుల పేర్లు ప్రభుత్వ సంస్థలకు పెట్టుకోవడం పద్ధతి కాదని విమర్శించారు. ప్రతి రాష్ట్రంలో ఆ రాష్ట్రం పేరుతో అనేక యూనివర్సిటీలు దేశంలో ఉన్నాయని, మన రాష్ట్రంలో ఏకైక యూనివర్సిటీ కి తెలంగాణ అని పేరు ఉందని దీన్ని కూడా మారిస్తే చరిత్ర కలిగిన రాష్ట్రానికి అవమానకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యునివర్సిటీ పేరు మార్చే ఆలోచనను విరమించుకోవాలని కోరారు. లేని పక్షంలో తెలంగాణ ఉద్యమం స్పూర్తితో పోరాటాలకు సిద్ధం కావాల్సి వస్తుందని తెలిపారు. నిజామాబాద్ జిల్లా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు వెంటనే దీనిపై స్పందించి పేరు మార్చకుండా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తే.యూ, పిడిఎస్ యు నాయకులు ప్రిన్స్, హుస్సేన్, సాయి కిరణ్, ఆకాష్, రమ్య, ప్రవీణ,రాజు,లావణ్య,సరిత ,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## అమీన్పూర్ మున్సిపల్ లోని పటేల్ కూడా డ్రైనేజీ పనులను చేయించిన ఈర్ల రాజు

### కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు ఎన్ని మార్లు చెప్పిన పట్టించుకోని అధికారులు

### పటాన్ చెరువు నియోజకవర్గం వజ్రభారతి న్యూస్ మార్చి11, రిపోర్టర్: జింక గణేష్

సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరువు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపల్ కిష్టారెడ్డిపేట్ గ్రామ పరిధిలో పటేల్ గూడా వాటర్ ట్యాంక్ వెళ్లే దారిలో ఉన్న ఇండ్ల సమీపంలో గత 15 రోజుల నుండి మురికి కాలువ జామై మురికి నీరు రోడ్లపైకి పారుతున్నందున మున్సిపల్ అధికారులకు ఎన్ని మార్లు కాలనీల ప్రజలు మొరపెట్టుకున్న పట్టించుకోనందున, 10-3-25 అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షునికి అక్కడి బస్తీ ప్రజలు వారి సమస్యలు చెప్పడంతో అక్కడికి వెళ్లి సందర్శించి వెంటనే పనివాళ్లను పిలిపించి ఆ యొక్క మురికి కాలువ డ్రైనేజీ పనులను ఈర్ల రాజు ముదిరాజ్ దగ్గరుండి రెండు రోజుల్లోనే చేయించడం జరిగింది అని బస్తి ప్రజలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ అమీన్పూర్ మున్సిపల్ అధికారులకు ఇంటి పన్నులను వసూలు చేసేదని పైన ఉన్న శ్రద్ధ ప్రజలకు ఉన్న సమస్యల పట్ల కూడా శ్రద్ధను చూపుతూ మున్సిపల్ ఉన్నతాధికారులు వ్యవహరించాలని అన్నారు పలుమార్లు అమీన్పూర్ భారతీయ జనతా పార్టీ మండల నాయకులం అందరం అమీన్పూర్ మున్సిపల్ ఆఫీసర్లకు ఎన్నో సమస్యల గురించి ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదని అన్నారు అంతేకాకుండా ముఖ్యంగా మా గ్రామంలో ఇప్పటికి కూడా మున్సిపల్ అధికారులు మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి వారి కనుసందాల్లో నే పనులు చేస్తున్నారని అన్నారు మా గ్రామాలన్నీ మున్సిపాలిటీ లో కలిపినందుకు సంతోషించాలో బాధపడాలో అర్థం కాని స్థితిలో మా గ్రామాల ప్రజలు ఉన్నారని అన్నారు ఇకనైనా అమీన్పూర్ మున్సిపల్ ఉన్నత అధికారులు ఇతర శాఖల ఉన్నత అధికారులు మా గ్రామాల పరిధిలో ఉన్న కాలనీలలో చాలా సమస్యలు పెరికపోయి ఉన్నందున కాలనీల ప్రజలు ఎంతగానో బాధపడుతూ ఉన్నారు దయచేసి ఇకనైనా కాలనీల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలని మున్సిపల్ అధికారులకు చేతులు జోడించి నమస్కరిస్తూ కోరుచున్నాను అని అన్నారు.



# పరువు హత్య తీర్పు ఒక గుణపాఠం కావాలి

**చీకూరి లీలావతి విన్నపం ఒక పోరాటం వ్యవస్థపక రాష్ట్ర అధ్యక్షురాలు.**



వజ్రభారతి : హైదరాబాద్, మార్చి 11: 2018 సంవత్సరంలో మిర్యాలగూడకు చెందిన ప్రణయ్ అమృత వర్షిని ప్రేమ వివాహం వారి కులాలు వేరు కావడంతో రగిలిపోయిన అమృత తండ్రి మారుతి రావు రూ. కోటి సుపారీ ఇచ్చి ప్రణయ్ హత్య చేయించిన విషయం తెలిసిందే పరువు కోసం హత్యలు చేసి చివరికి మీ పరువు మీరు తీసుకొని ప్రాణాలు కోల్పోయి మీకు సహకరించిన వారి ప్రాణాలను, జీవితం లను బలి తీసే మీకు పరువు ఎక్కడిది పరువు అనే చెప్పుకొని తిరిగేవాళ్లు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. అని విన్నపం ఒక పోరాటం వ్యవస్థపక అధ్యక్షురాలు చీకూరి లీలావతి అన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారిని పరువు కోసం ప్రాణాలు తీయకుండా వారి జీవితం వారు బతికే విధంగా వదిలేయండి. ప్రాణాలను తీస్తే పరువు పోవటం కాదు. చట్టం మిమ్మల్ని ఊరికే వదలదు ప్రాణాలు కూడా పోతాయి మిర్యాలగూడలో జరిగిన ప్రణయ్ హత్య కేసు ఒక గుణపాఠం గా కనిపిస్తుంది. బిడ్డల జీవితాలను బలి తీయడమే పరిష్కార మార్గం కాదన్నది అందరూ తెలుసుకోవాల్సిన విషయం అని అన్నారు.

## సమ్మర్ హాలిడేస్ ప్రకటించి ప్రభుత్వం : ఏప్రిల్ 23 నుంచి సెలవులే సెలవులు..!!



**(నిర్మల్ జిల్లా ప్రతినిధి వజ్ర భారతి మార్చ్ 11):** ఎండలు మండుతున్నాయి.. రాబోయే రోజుల్లో మరింత టెంపరేచర్ పెరగనుంది. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని.. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. 2025, మార్చి 15వ తేదీ నుంచి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలకు ఒంటి పూట బడులు నిర్వహించాలని ఆదేశించింది సర్కార్. టైమింగ్స్ కూడా ప్రకటించింది. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు పాఠశాలు ఉంటాయని స్పష్టం చేసింది ప్రభుత్వం. ఇప్పటికే ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. అంతే కాకుండా తెలంగాణలో వెండల తీవ్రత పెరిగింది. ఈ క్రమంలో హాఫ్ డే స్కూల్స్ ను మార్చి 15 నుంచి నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. మార్చి 15 నుంచి సర్కారు స్కూళ్లతో పాటు ప్రైవేటు, ఎయిడెడ్ ఇతర అన్ని మేనేజ్మెంట్ల పరిధిలోని బడులు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకే నిర్వహించనున్నారు. అయితే, టెన్త్ పబ్లిక్ పరీక్షలు కొనసాగే బడుల్లో మాత్రం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు క్లాసులు నిర్వహించాలని సూచించారు. లాస్ట్ వర్కింగ్ డే ఏప్రిల్ 23 వరకూ హాఫ్ డే స్కూల్స్ కొనసాగనున్నాయి

## హెచ్ఎండిఏ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.జగదీష్**



**వజ్రభారతి, రంగారెడ్డి జిల్లా, మార్చి 11.:** హెచ్ఎండిఏ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని హెచ్ఎండిఏ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో డైరెక్టర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.జగదీష్ మాట్లాడుతూ కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని ఈ ఎస్ ఐ, పి ఎఫ్ సౌకర్యం కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఔటర్ రింగ్ రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కార్మికుడు రాములు కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వం నుంచి వచ్చే ఎక్స్గ్రేషియా వెంటనే ఇవ్వాలని, కార్మికులందరికీ యూనిఫామ్స్, ప్రతినెల 5వ తారీఖు లోపు జీతభత్యాలు అకౌంట్ ద్వారా చెల్లించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని డైరెక్టర్ ని కోరడం జరిగింది లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో సిఐటియు సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, హెచ్ఎండిఏ సిఐటియు నాయకులు కుమార్,సహదేవ్, కృష్ణ, నరసింహ తదితరులు పాల్గొన్నారు

# కార్యకర్తలే పార్టీ కి బలం: నీలం మధు ముదిరాజ్





**ప్రతి కార్యకర్తకు అండగా నిలబడదాం**

**గ్రామ స్థాయిలో నాయకులుగా తయారు చేద్దాం..**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం**

**ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం**

**మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖ**

**టిపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**

**మినిస్టర్ క్వార్టర్స్ లో కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశం**

**హాజరైన నీలం మధు ముదిరాజ్**

పటాన్ చెరువు నియోజకవర్గం వజ్రభారతి మార్చి11 రిపోర్టర్ జింక గణేష్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే పార్టీకి బలం అని ప్రతి నాయకుడు కార్యకర్తలకు అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రులు దామోదర రాజనర్సింహ కొండా సురేఖ, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. మంగళవారం హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జిలు,సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు ఇరువురు స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం విరివిగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న విషయాన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రతి వాడలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను సేకరించి తీసుకురావాలని కోరారు. అసెంబ్లీ పూర్తవుగానే ఎస్డిఎఫ్ నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు.అభివృద్ధి కార్యక్రమాల పనులను కార్యకర్తలకే కేటాయించేలా ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జిలు చొరవ తీసుకోవాలని కోరారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని ప్రతి నాయకుడు కార్యకర్తకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో తోడుండాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలకు అవకాశాలు కల్పించి వారిని నాయకులుగా తయారు చేయాల్సిన బాధ్యత మనపైనే ఉందన్నారు. నాయకులంతా కలిసికట్టుగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో కి తీసుకెళ్తే ప్రజల మద్దతు లభించి స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# గొడ్డలితో మహిళపై దాడి...

## నిందితుని రిమాండుకు తరలింపు



మందమర్రి , వజ్రభారతి మార్చి 11 ( జలంధర్ జిల్లా స్టాపర్ ) :మందమర్రి లోని అంగడి బజార్ ఏరియాలో మద్యం మత్తులో త్రాగడానికి నీళ్ళు ఇవ్వలేదనే సాకుతో కందుల కుమార్ అనే వ్యక్తి పొగిడి రాంబాయి అనే మహిళపై గొడ్డలితో దాడి చేసిన సంఘటన పట్టణంలో కలకలం రేపింది.సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పాత సీఎస్సీ రోడ్డులో నివాసమున్న కుమార్ కొద్ది సంవత్సరాల క్రితం అనారోగ్యం బారిన పడ్డాడు.అప్పటి నుండి ఆర్కే-5 ఏరియా నస్పూర్ కాలనీకి కుటుంబంతో సహా వెళ్లి అక్కడే ఉంటున్నాడు.నాలుగు రోజుల క్రితం పాత సిఎస్పీ రోడ్డులోని తన తల్లి ఇంటికి వచ్చాడు, వచ్చి ఇక్కడే మద్యం సేవిస్తూ ఉంటున్నాడు. సోమవారం రాత్రి సుమారు తొమ్మిది గంటల ప్రాంతంలో అతిగా మద్యం సేవించి సమీపంలోని రాంబాయి ఇంటికి వెళ్లి నీళ్ళు కావాలని అడిగాడు. రాంబాయి కుమారుడు రవికుమార్ తాగేందుకు నీళ్ళు ఇవ్వగా తాగివెళ్లిపోయాడు.మళ్లీ కొద్ది సేపటికి వచ్చి మళ్ళీ కావాలని అడిగగా రాంబాయి నీళ్ళు లేవని సమాధానం చెబుతూ ఖాళీ బిందెను చూపించింది. మీరు కావాలనే తాగేందుకు నీళ్ళు ఇవ్వడం లేదని బయటకు వెళ్లి గొడ్డలి తీసుకుని వచ్చి దాడి చేశాడు. ఇంట్లో ఉన్న రవికుమార్ బయటకు వచ్చే లోపల కుమార్ పరారయ్యాడు. పోలీసులకు సమాచారం ఇవ్వగా వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి రాంబాయిని మంచిర్యాల ప్రభుత్వాసుపత్రి కి తరలించగా మెరుగైన చికిత్స కోసం వరంగల్ తరలించారు రవికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుని కోసం గాలిస్తుండగా మంగళవారం జాతీయ రహదారి టోల్ గేట్ వద్ద పారిపోవడానికి సిద్ధంగా ఉన్న కుమార్ ని అదుపులోకి తీసుకుని రిమాండ్ తరలించినట్లు మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజశేఖర్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.



## గౌరవ పాత్రికేయులకు నమస్కారం

దయచేసి వార్తను పెట్టేటప్పుడు ఒకటికి రెండుసార్లు చదివి దాని కంటెంట్ చూసి అవసరమైతే కంటెంట్ ని సీక్వెన్స్ ఆర్డర్ తీసుకురావడానికి కోసం వార్తను ఎడిట్ చేసి గ్రూప్ లో పెట్టండి,ప్రతి వార్తలు చిన్న చిన్న పొరపాటు వల్ల వార్తలో ఉన్న మీనింగ్ చేంజ్ అవుతుంది,ఇంగ్లీషు డైరెక్ట్ అక్షరాలతో రాకుండా చూడండి, చాలా న్యూస్లలో మరియు అనే పదం వాడుతున్నారు, వార్త చదవకుండా డైరెక్ట్ పోస్ట్ చేస్తే పాత్రికేయుడుగా మనకున్న పట్టు ఏందో తెలిసిపోతుంది, దయచేసి అన్యత భావించకుండా వార్తలు చదివి పోస్ట్ చేయాలని కరెక్షన్స్ ఉంటాయి కూడా చేయాలని మనవి చేస్తున్నా, మీ తోటి వజ్రభారతి రాష్ట్ర బ్యూరో డాక్టర్ ఏర్పుల శ్రీనివాస్????




## పండ్ల మార్కెట్ బయట అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలి

**గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, పాలకవర్గం.**

**వజ్రభారతి, రంగారెడ్డి జిల్లా, మార్చి 11 :** గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని బాటసింగారం పండ్ల మార్కెట్ లో ఈ సంవత్సరం మామిడి పండ్ల విక్రయాలు అధికంగా జరిగే అవకాశం ఉన్నందున మార్కెట్ ప్రాంతంలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులు మంగళవారం సాయంత్రం ఎల్బీనగర్ లోని రాచకొండ పోలీస్ కమిషనర్ క్యాంపు కార్యాలయంలో సీపీ జి.సుధీర్ బాబు ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అధికంగా మామిడి క్రయ విక్రయాలు,నగదు లావాదేవీలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున తాత్కాలిక మార్కెట్ లో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని అందుకు ఔట్ పోస్ట్ కావాలని సీపీ గారిని కోరగా వెంటనే ఏర్పాట్లు పరిశీలించాలని కింది స్థాయి సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. అదేవిధంగా పండ్ల మార్కెట్ కి వచ్చే దిగుమతులను తగ్గించే విధంగా కొంతమంది బ్రోకర్లతో కుమ్మక్కై బయట ప్రాంతాలలో వ్యాపారం చేస్తూ అమ్ముతున్నారని దీనివలన మార్కెట్ ఆదాయంకి గండి పడుతున్నట్లు తెలిపారు. ఇలాంటి వారిపై నిఘా ఉంచి ఎస్ఓటీ మరియు విజిలెన్స్ వారితో తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్.బాస్కర చారి, సభ్యులు పన్యాల జైపాల్ రెడ్డి, మెగావత్ గణేష్ నాయక్, చెన్ రెడ్డి రఘుపతిరెడ్డి, దోమలపల్లి అంజయ్య, జిన్నం వెంకటేశ్వర్లు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# విజేత అక్షయ్ కు సన్మానం..



**మందమర్రి , వజ్ర భారతి మార్చి 11 ( జలంధర్ జిల్లా స్టాపర్ ):** మందమర్రి తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నస్పూర్ కేంద్రంగా ఆదివారం బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి సుమారు వంద మందికి పైగా పోటీలో పాల్గొనగా మందమర్రి పట్టణానికి చెందిన అక్షయ్ 70 వెయిట్ విభాగంలో మొదటి బహుమతి సాధించారు. కాగా పట్టణ యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అక్షయ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంద తిరుమలరెడ్డి, రాయబారపు కిరణ్, బియ్యపు రవికిరణ్ యాదవ్, సురేందర్, అన్వేష్, పసునూరి రాము, మణిదీప్, చింటు,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.





## పటాన్చెరు ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే లో పాల్గొన్న ఐలాపూర్ మాణిక్ యాదవ్

**పటాన్ చెరువు నియోజకవర్గం వజ్రభారతి న్యూస్ మార్చి 11 రిపోర్టర్:జింక గణేష్:** సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరువు నియోజకవర్గంలో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ నిర్వహించగా, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ వేడుకలో మాలోత్ కవిత, మంజుశ్రీ జయపాల్ రెడ్డి, సింధు ఆదర్శ్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, జిన్నారం వెంకటేష్ గౌడ్, గడిల శ్రీకాంత్ గౌడ్, మిరాజ్ ఖాన్, నాయకోటి రాజేష్, శివ రాజు, పృథ్వీరాజ్, ఎల్లేష్, కొల్లూరి గోపాల్, జగదీష్ పాల్గొన్నారు. ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మహిళల హక్కులు, సాధించిన విజయాలు, భవిష్యత్తు అభివృద్ధిపై మాట్లాడారు.ఐలాపూర్ మాణిక్ యాదవ్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు శుభాకాంక్షలు తెలియజేస్తూమహిళా సాధికారతకు ఒక మంచి వేదికగా ఏర్పాటు చేయడం శుభసూచకం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి బి ఆర్ ఎస్ రాష్ట్ర జిల్లా తాలూకా మండల మహిళ ముఖ్య పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## పండ్ల మార్కెట్ బయట అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలి

**గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, పాలకవర్గం**



**వజ్రభారతి, రంగారెడ్డి జిల్లా, మార్చి 11 :** గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని బాటసింగారం పండ్ల మార్కెట్ లో ఈ సంవత్సరం మామిడి పండ్ల విక్రయాలు అధికంగా జరిగే అవకాశం ఉన్నందున మార్కెట్ ప్రాంతంలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులు మంగళవారం సాయంత్రం ఎల్బీనగర్ లోని రాచకొండ పోలీస్ కమిషనర్ క్యాంపు కార్యాలయంలో సీపీ జి.సుధీర్ బాబు ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అధికంగా మామిడి క్రయ విక్రయాలు,నగదు లావాదేవీలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున తాత్కాలిక మార్కెట్ లో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని అందుకు ఔట్ పోస్ట్ కావాలని సీపీ గారిని కోరగా వెంటనే ఏర్పాట్లు పరిశీలించాలని కింది స్థాయి సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. అదేవిధంగా పండ్ల మార్కెట్ కి వచ్చే దిగుమతులను తగ్గించే విధంగా కొంతమంది బ్రోకర్లతో కుమ్మక్కై బయట ప్రాంతాలలో వ్యాపారం చేస్తూ అమ్ముతున్నారని దీనివలన మార్కెట్ ఆదాయంకి గండి పడుతున్నట్లు తెలిపారు. ఇలాంటి వారిపై నిఘా ఉంచి ఎస్ఓటీ మరియు విజిలెన్స్ వారితో తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్.బాస్కర చారి, సభ్యులు పన్యాల జైపాల్ రెడ్డి, మెగావత్ గణేష్ నాయక్, చెన్ రెడ్డి రఘుపతిరెడ్డి, దోమలపల్లి అంజయ్య, జిన్నం వెంకటేశ్వర్లు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ. ఎస్టి కమిషనర్ సమీక్ష సమావేశం

**నల్గొండ జిల్లా వజ్రభారతి న్యూస్ మార్చి 11 జిల్లా బ్యూరో: బీవీ లక్ష్మి.**




తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ లో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, కమిషన్ సభ్యులు జిల్లా శంకర్ రాంబాబు,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్, జిల్లా అధికారులు సామాజిక దళిత బహుజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొని,

నల్గొండ జిల్లాకు చెందిన దర్శనం నర్సింహా కి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య ఘనంగా సన్మానించి ఉన్నారు, నల్గొండ జిల్లా దళిత బహుజన సంఘాలు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ద్వారా దళిత బహుజన హక్కులను భారత రాజ్యాంగ హక్కులను కాపాడాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని బలోపేతం చేయాలని ఎస్సీ ఎస్టీ రైతుల అసైన్ భూములను కాపాడాలని కోరడం జరిగింది.

# భైంసా పట్టణంలో హోలీ రంగు రంగుల కేళీ....

**(నిర్మల్ జిల్లా ప్రతినిధి వజ్ర భారతి మార్చ్11):**భైంసా పట్టణంలో ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసంలో వచ్చే పౌర్ణమి నాడు హోలీ, కాముని పున్నమి, డోలికోత్సవం జరుపుకుంటారు. హిందూ పురాణాల ప్రకారం, హోలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనది అని అర్థం. 'హోలికా పూర్ణిమ' రోజునే హోలీ పండుగను జరుపుకుంటారు. ఈ ఏడాది మార్చి 25వ తేదీన హోలీ పండుగ వచ్చింది. ఈ సందర్భంగా రంగుల పండుగ గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను తెలుసుకుందాం

**హోలీ ఎప్పటినుంచి ప్రారంభమైందంటే..**

హిందూ పురాణాల ప్రకారం, రాధా, క్రిష్ణులతో హోలీ పండుగ ప్రారంభమైంది. చిన్నతనంలో కన్నయ్య రాధ ముఖానికి రంగు పూసి ఆటపట్టించేవాడు. యశోద కూడా కన్నయ్య సరదాల్ని చూసి నవ్వుతూ మురిసిపోయేదట. అలా అప్పటినుంచి ప్రతి సంవత్సరం హోలీ జరుపుకునే సంప్రదాయం ప్రారంభమైంది. హోలీ వేళ కృష్ణుడు గోపికలతో కలిసి బృందావనంలోని పువ్వులతో, రంగులతో ఈ ఉత్సవాన్ని జరుపుకున్నట్లుగా భావిస్తారు. ఇలా రంగులు, పూలు చల్లుకోవడం ద్వారా ప్రేమ, సౌభాగ్యాలు వెల్లివిరిస్తాయని నమ్ముతారు.

**హోలికా దహనం..**

మరో కథనం ప్రకారం, రాక్షస రాజు హిరణ్యకశపుడి కుమారుడు ప్రహ్లాదుడు నిత్యం విష్ణు మూర్తిని స్మరిస్తుంటాడు. అది హిరణ్యకశపుడికి నచ్చదు. దీంతో ప్రహ్లాదుడిని మట్టుబెట్టాలని నిర్ణయించుకుంటాడు. దీంతో అతని రాక్షస సోదరి హోలికను పిలుస్తాడు. ఆమెకు ఉన్న శక్తితో ప్రహ్లాదుడిని మంటల్లో ఆహుతి చేయాలని ఆమెను కోరతాడు. దీంతో ఆమె ప్రహ్లాదుడిని ఒడిలో కూర్చోబెట్టుకుని మంటల్లోకి దూకుతుంది. అయితే, విష్ణు మాయతో ప్రహ్లాదుడు ప్రాణాలతో బయపడగా, హోలిక రాక్షసి మాత్రం ఆ మంటల్లో చనిపోతుంది. హోలిక దహనమైన రోజునే 'హోలీ' అని పిలుస్తారనే ప్రచారం ఉంది. అందుకే కొన్ని ప్రాంతాల్లో రాత్రి వేళ 'హోలిక' దహనం నిర్వహిస్తారు.

**డోలికోత్సవం..**

డోలిక అంటే ఉయ్యాల అని అర్థం. బాల బాలకృష్ణుడిని ఫాల్గుణ మాసం, పూర్ణిమ తిథిలో ఉయ్యాలలో వేసినట్లు పురాణాలు తెలుపుతున్నాయి. ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లో హోలీ రోజున శ్రీకృష్ణుడి ప్రతిమను ఊయలలో వేసి 'డోలికోత్సవం' జరుపుతారు. ఈ హోలి రోజున శ్రీకృష్ణుడు.. రాధను ఊయాలలో పెట్టి రంగులు పులిమినట్లు కూడా చెబుతుంటారు.

**రంగులతో వేసవి కాలానికి స్వాగతం..**

హోలి పండుగ వేళ సహజమైన రంగులను జల్లుకోవడం వల్ల అందరూ సంతోషకరమైన అనుభూతిని పొందుతారు. అంతేకాదు హోలికా దహనం మరుసటి రోజు నుంచే శీతాకాలానికి వీడ్కోలు పలికి.. వేసవికాలంలోకి అడుగుపెడతాం. ఈ సమయంలో రంగులను ఉపయోగించడం వల్ల మన చర్మంపై బ్యాక్టీరియా ప్రభావం తగ్గుతుంది.

**బద్ధకస్తులు చురుగ్గా మారతారు..**

శాస్త్రీయ పరంగా.. హోలీ పండుగ సమయంలో వాతావరణంలో జరిగే మార్పుల వల్ల మనమంతా త్వరగా అలసిపోయే అవకాశం ఎక్కువగా



ఉంటుంది. దీంతో మనం చాలా త్వరగా నీరసపడిపోతుంటాం. ఇలాంటి సమయంలో హోలీ రంగులను జల్లుకోవడానికి వీధుల్లోకి రావడం వల్ల నీరసాన్ని అధిగమించొచ్చు. బద్ధకస్తులు కాస్త చురుగ్గా మారతారు. అంతేకాదు కాలనీల్లో, రోడ్లపైకి జనాలందరూ వచ్చి రంగులు చల్లుకుంటూ డిజే మ్యూజిక్, డ్యాన్సులు, పార్టీలు ఇతర కార్యక్రమాలను నిర్వహించడం వల్ల మీలో ఉత్సాహం పెరిగిపోతుంది.

**సహజ రంగులతో..**

హోలీ పండుగ సమయంలో సహజ రంగులకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఎందుకంటే పూర్వకాలంలో హోలీ పండుగలో రంగులను చల్లుకునేందుకు సహజ రంగులను వాడేవారు. ముందుగా ఎండిన పువ్వులను, ఇతర ఆకులతో కలిపి రంగులను తయారు చేసేవారు. అదే సంప్రదాయాన్ని ఇప్పటికీ ఉత్తర భారతంలో కొనసాగిస్తున్నారు. ఈ సహజ రంగులను మన శరీరంపై జల్లుకోవడం వల్ల చర్మ సమస్యల నుంచి బయటపడొచ్చు.

**హోలీ వేళ పాటించాల్సిన జాగ్రత్తలు..**

- హోలీ పండుగ వేళ పొరపాటున కూడా రసాయన పదార్థాలు ఉండే రంగులను వాడొద్దు.
- వీటి వల్ల మీకు చర్మ సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.
- కాబట్టి సహజమైన రంగులతోనే హోలీ వేడుకలను జరుపుకోండి.
- దీని వల్ల మీ చర్మం మరింత సౌందర్యంగా, ప్రకాశవంతంగా మెరిసిపోతుంది.
- హోలీ పండుగ వేళ రంగులను చల్లుకునేటప్పుడు కళ్లలో పడకుండా చూసుకోండి. వీలైతే కళ్లజోడు వాడండి.
- ఒకవేళ పొరపాటున కళ్లలో రంగు పడితే వెంటనే చల్లని నీటితో కడుక్కోండి



## సోషల్ మీడియా కోర్డినేటర్లకు కిట్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే జారే

**ఖమ్మం భద్రాద్రి బ్యూరో వజ్రభారతి,మార్చి 11:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గంలో ఈరోజు టి పీసీసీ సోషల్ మీడియా చైర్మన్ మన్నెం సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా పార్లమెంట్ టిపిసిసి సోషల్ మీడియా ఇంచార్జ్ మరియు సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి, వీరాపురం రామ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో అశ్వారావుపేట నియోజకవర్గ టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ చీకటి. శ్రీనివాసరావు అధ్యక్షతన అశ్వారావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ చేతుల మీదుగా నియోజవర్గ పరిధిలోని ఐదు మండలాల కోఆర్డినేటర్లు దమ్మపేట మండలం, సయ్యద్ అహ్మద్ రషీద్,అశ్వారావుపేట మండలం నరదల.మణికంఠ,అన్నపురెడ్డిపల్లి మండలం భూక్య చెన్నారావు,ములకలపల్లి మండలం సోయం నాగరాజు,చంద్రుగొండ మండలం బడుగు. వెంకటేష్ లను కో-ఆర్డినేటర్లుగా నియమితులైన విషయం విదితమే.ఈ ఐదు మండలాల కో-ఆర్డినేటర్లకు ఈరోజు సోషల్ మీడియా ఐడెంటిటీ కార్డులు,మరియు 5 లక్షల ప్రమాద భీమా ఇన్సూరెన్స్ డాక్యుమెంట్లు,పెన్ డ్రైవ్,డైరీ లను తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ మన్నెం సతీష్ సహకారంతో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. దమ్మపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పర్వతనేని వరప్రసాద్ సోషల్ మీడియా కోర్డినేటర్లకు కిట్లు పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు కోర్డినేటర్లకు కిట్లు పంపిణి కార్యక్రమం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ మీరు పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో 125 కొత్త స్పెషల్ నీడ్స్ పాఠశాలలు

**అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి లోకేశ్**



**అమరావతి:** రాష్ట్రంలో 125 కొత్త స్పెషల్ నీడ్స్ పాఠశాలలను ప్రతిపాదించామని శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ వెల్లడించారు. స్పెషల్ నీడ్స్ పిల్లలు ఇంట్లో ఉన్నప్పుడు తల్లిదండ్రులు అనేక సమస్యలు ఎదుర్కొంటుంటారని.. వారి అవసరాలను ఆసరాగా తీసుకొని ప్రైవేటు సంస్థలు కొన్ని రూ.50 వేలు కూడా వసూలు చేస్తున్నాయని మంత్రి తెలిపారు. అంశాన్ని శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రస్తావించారు. స్పెషల్ నీడ్స్ పిల్లలకు టీచర్ అండ్ స్టూడెంట్ రేషియోను మెయింటైన్ చేయాలని.. అప్పుడే వారి కాళ్లపై వాళ్లను నిలబట్టడానికి అవకాశమేర్పడుతుందని ఎమ్మెల్యే తెలిపారు.దీనిపై మంత్రి లోకేష్ సమాధానమిస్తూ.. కేంద్ర ప్రభుత్వం రీహాబిలిటేషన్ కౌన్సిల్ ఏర్పాటు చేసి, 21 రకాల దివ్యాంగుల్లో 9 రకాల వారికి స్పెషల్ ఎడ్యుకేషన్ ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. వీరి కోసం రాష్ట్రంలో 679 భవిత సెంటర్లు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి సెంటర్‌కు ఇద్దరు ఐఈఆర్ పిల్లలు చొప్పున 1358 మంది టీచర్లు ఉన్నారని తెలిపారు. ఈ సెంటర్లలో 41,119 మంది రిజిస్టర్ చేసుకున్నారన్నారు. కేంద్ర బడ్జెట్‌లో కేటాయించిన నిధుల మేరకు 2025-26కు గాను ప్రతి మున్సిపాలిటీకి ఒక సెంటర్ చొప్పున మరో 125 కొత్త సెంటర్లను ప్రతిపాదించామని చెప్పారు. నూరుశాతం మంజూరవుతాయని బలంగా నమ్ముతున్నామన్నారు. టీచర్-స్టూడెంట్ రేషియో ప్రకారం ప్రైమరీలో 1:10, సెకండరీలో 1: 15 ఉండాలన్నారు. సెకండరీలో రిక్రూట్‌మెంట్ చేయాల్సి ఉందని తెలిపారు. పిల్లలను, వారి కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంతో ఉన్నామని స్పష్టం చేశారు. సభ్యులతో ఒక కమిటీ వేసి కొత్త టెక్నాలజీ, టీచింగ్‌పై చర్చించి నిర్ణయం తీసుకుంటామని సభలో మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

inted, Published, Edited & Owned by PAMMI YEDUKONDALU, Published From Door No. 2-2-14, 13th Ward, Komaravaram Road, TANUKU -534 211 West Godavari Dt., A.P.,
ted at SRI SATYA OFFSET PRINTERS, Venkatrama Theater Street, TADEPALLIGUDEM - 534 102, West Godavari Dt., A.P. Editor : PAMMI YEDUKONDALU